


epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

సంపుటి : 18 సంచిక : 11 | 25-02-2026 బుధవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 12 వెల : రూ.1.00

## 5 నిముషాల

# ఆలస్యాన్ని పరిగణిస్తాం

- అరగంట ముందే కేంద్రాలకు చేరుకోవాలి
- పకడ్బందీగా పరీక్షల నిర్వహణ
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎస్

2లో

రాష్ట్రంలో జరుగనున్న ఇంటర్ మీడియట్, ఎస్.ఎస్.సి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ప్రరీక్ష ప్రారంభం తర్వాత ఐదు నిమిషాల వరకు హాజరయ్యేందుకు అనుమతినిస్తున్నట్టు ప్రభుత్వం తెలిపింది. ఇంటర్, పదవ తరగతి పరీక్షల నిర్వహణపై రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లు, ఎస్.పీ లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య , పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ లు ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.





## మావోయిస్ట్ పార్టీకి

# భారీ దెబ్బ

- డిజిపి ఎదుట లొంగిన ప్రధాన నేతలు
- లొంగిన వారిలో దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డి, జగన్, గంగన్న
- 40 ఏళ్ల అజ్ఞాతానికి వీడ్కోలు పలికిన మావోలు
- వారిపై ఉన్న రివార్డును అందిస్తామన్న డిజిపి
- కేవలం ఇక 11 మంది మాత్రమే అజ్ఞాతంలో ఉన్నారని వెల్లడి

2 లో..



## గణపతి ఆచూకీ కనుగొన్న పోలీసులు

కొన్ని దశాబ్దాల పాటు మావోయిస్టు పార్టీని నడిపించిన అగ్రనేత గణపతి అలియాస్ ముప్పాళ్ల లక్ష్మణ రావు ఆచూకీ లభ్యమైంది. గత కొన్నేళ్లుగా భారత్ పొరుగునున్న నేపాల్‌లో ఆయన మకాం వేశారు. తీవ్ర అనారోగ్యంతో ఆయన బాధపడుతున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఆయన నడవలేని పరిస్థితిలో ఉన్నారు. అయితే గణపతిని భారత్‌కు రప్పించేందుకు తెలంగాణ పోలీసులు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు.

వార్త 2లో

## ప్రజాజీవితంలోకి రావాలనే అజ్ఞాతం వీడాం

ప్రజల సమస్యల కోసం ఇకముందూ పోరాడుతాం

లొంగిన మావోయిస్ట్‌లు దేవీజీ, రాజిరెడ్డి వెల్లడి

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి





మావోయిస్ట్ పార్టీకి చెందిన అగ్రనేతలు డిజిపి ఎదుట లొంగిపోయారు. అజ్ఞాతం వీడి జనజీవన స్రవంతిలోకి వచ్చారు. ఈ సందర్భంగా దేవ్‌జీ మీడియాతో మాట్లాడుతూ.. 'అనారోగ్య కారణాల రీత్యా నేను లొంగిపోయాను. రహస్య జీవితం నుంచి బహిరంగ జీవితం గడపాలని భావిస్తున్నాను. దశాబ్దాల కాలం నుంచి నేను నమ్మిన సిద్దాంతాల ప్రకారమే ప్రజల కోసం పనిచేస్తాను. ప్రజల సమస్యలపై ప్రజల్లో ఉండి పోరాటం చేస్తాను. త్వరలో రాజకీయ ప్రవేశం చేసి ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని భావిస్తున్నాను. మీరు అడిగిన ప్రశ్నలన్నిటికీ సమాధానం చెప్పే పరిస్థితిలో లేను. నేను ఏది మాట్లాడినా అపార్థాలకు దారితీసే విధంగా ఉంటుంది. నేను రాజకీయ జీవితం కొనసాగించాలని కోరుకుంటున్నాను. మీరడిగే ప్రశ్నలకు నేను చెప్పే జవాబు.. రాజకీయ జీవితానికి ఇబ్బంది కలిగించవద్దని అన్ని విషయాలు పంచుకోవడం లేదు' అని అన్నారు. మల్లా రాజిరెడ్డి మాట్లాడుతూ.. 'ప్రజలతో కలిసి పనిచేయాలని భావిస్తున్నాం. ప్రజల హక్కుల కోసం పోరాటం చేస్తాం. చట్ట ప్రకారమే పోరాటం చేయాలని లొంగిపోయాం. మావోయిజం అనేది ఎప్పటికీ అంతం కాదు. కొన్ని ప్రశ్నలను ప్రభుత్వంతో చర్చిస్తాం. త్వరలో అన్ని ప్రశ్నలకు జవాబు చెప్తాం' అని అన్నారు.




## ఎఐ సమ్మిట్‌లో కాంగ్రెస్ నిరసనలు

ఢిల్లీలోని భారత్ మండపంలో ఇటీవల జరిగిన ఎఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026 సందర్భంగా యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు చేసిన 'షర్ట్‌లెస్' నిరసనకు సంబంధించి.. యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఉదయ్ భాను చిబ్‌ను ఢిల్లీ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ నిరసన గురువారం సమ్మిట్ ఎగ్జిబిషన్ హాల్‌లో జరిగిన సంగతి తెలిసిందే. ఐదుగురు యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు షర్టులు విప్పేసి, ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేస్తూ, భారత్–అమెరికా వాణిజ్య ఒప్పందానికి వ్యతిరేకంగా సందేశాలు రాసిన టీ–షర్టులు పట్టుకొని నిరసన తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీపై ఆరోపణలు గుప్పించారు. సెక్యూరిటీ సిబ్బంది.. వారిని వెంటనే బయటకు తీసుకెళ్లారు. ఈ ఘటన తర్వాత ఏడుగురు కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేశారు.

వార్త 2లో

## రెండేళ్లుగా దేవాదుల నుంచి

# ఒక్క ఎకారా పారలేదు

- సాగునీరు అందించిన పాపాన పోలేదు
- నత్తనడకన వరంగల్ సూపర స్పెషాలిటీ నిర్మాణం
- అసెంబ్లీలో మైక్ కట్ చేయకుండా చర్చించడానికి సిద్ధం
- వరంగల్ ఆస్పత్రి నిర్మాణాలను పరిశీలించిన హరీష్ రావు

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలో దేవాదుల నుంచి ఒక్క ఎకరా భూమినీ సేకరించలేదని, సాగునీరూ అందించలేదని మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. మంత్రుల మాటలకు, సీఎం మాటలకు పొంతన లేదన్నారు. ఈ ప్రభుత్వానికి డేట్‌లు, డెడ్‌లైన్‌లు మాత్రమే మారుతున్నాయని హరీశ్ రావు అన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీశ్ రావు మరోసారి విరుచుకుపడ్డారు. మంగళవారం వరంగల్‌లో నిర్మాణంలో ఉన్న 24 అంతస్తుల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులను మాజీ మంత్రి పరిశీలించారు.



2

## జిహెచ్‌ఎంసిలోనూ పాగా వేస్తాం

ప్రజా సమస్యలను ప్రజల్లోకి తీసుకు వెళతాం

కేంద్రమంత్రి బండి సంజయ్ వెల్లడి



వార్త 3లో

## హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసుల ఆపరేషన్

16 రాష్ట్రాల్లోని 104 మంది సైబర్ నేరగాళ్ల అరెస్ట్

హైదరాబాద్

:'ఆపరేషన్ ఆక్టోపస్' పేరుతో హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు భారీ ఆపరేషన్ చేపట్టారు. మొత్తం 16 రాష్ట్రాల్లోని 104 మంది సైబర్ నేరగాళ్లను అరెస్ట్ చేశారు. నిందితుల్లో బ్యాంకు అధికారులు కూడా ఉన్నారు. 32 బృందాలతో 16 రాష్ట్రాల్లో 10 రోజుల పాటు ఈ ఆపరేషన్ కొనసాగింది. నిందితులపై దేశవ్యాప్తంగా 1,055 కేసులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఇప్పటి వరకు వీరు పలు సైబర్ నేరాల్లో రూ.127 కోట్లకు పైగా మోసాలకు పాల్పడినట్లు నిర్ధారించారు. వారి నుంచి రూ.36 లక్షల నగదుతో పాటు 204 మొబైల్ ఫోన్లు, 141 సిమ్‌కార్డులు, 152 బ్యాంక్ పాస్‌బుక్‌లు, 234 డెబిట్ కార్డులు, 26 ల్యాప్‌టాప్‌లు స్వాధీనం చేసుకున్నారు.



2

## ఎంతకాలం ఉంటానో తెలియదు..

నేను ఎంతకాలం ఉంటానో తెలియట్లేదు' అని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. ఇటీవల ఫ్లోరిడాలోని తన నివాసంలోకి ఓ సాయుధ దుండగుడు చొరబడిన ఘటనపై స్పందిస్తూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. మార్–ఎ–లాగో రిసార్ట్ లోకి తుపాకీతో చొరబడేందుకు ప్రయత్నించిన ఆగంతుకుడిని సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు కాల్చి చంపిన ఘటనపై డొనాల్డ్ ట్రంప్ తొలిసారి స్పందించారు.



2 లో..

## నేటినుంచి ఇంటర్ పరీక్షలు

ఇంటర్ వార్షిక పరీక్షలు ఈ నెల 25, బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు ఇంటర్ బోర్డు ఏర్పాట్లు పూర్తి చేసింది. బుధవారం నుంచి ప్రథమ, గురువారం నుంచి ద్వితీయ సంవత్సరం పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లన్నీ పూర్తి చేశామని ఇంటర్ విద్య కార్యదర్శి కృష్ణ ఆదిత్య తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో మొత్తం 1495పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు.

# మావోయిస్ట్ పార్టీకి భారీ దెబ్బ

## డిజిపి ఎదుట లొంగిన ప్రధాన నేతలు

### లొంగిన వారిలో దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డి, జగన్, గంగన్న

### 40 ఏళ్ల అజ్ఞాతానికి వీడ్కోలు పలికిన మావోలు

### వారిపై ఉన్న రివార్డును అందిస్తామన్న డిజిపి

### కేవలం ఇక 11 మంది మాత్రమే అజ్ఞాతంలో ఉన్నారని వెల్లడి

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

తెలంగాణలో నలుగురు మావోయిస్టు అగ్రనేతలు మంగళవారం రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి సమక్షంలో అధికారికంగా లొంగిపోయారు. వీరిలో పొలిట్ బ్యూరో సభ్యుడు (పీబీఎం) తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ అలియాస్ కుమ్మ దాదా, సెంట్రల్ కమిటీ సభ్యుడు (సీసీఎం) మల్లారాజి రెడ్డి అలియాస్ సంగ్రామ్ అలియాస్ రంగారం, తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి బడే చొక్కారావు అలియాస్ దామోదర్ అలియాస్ జగన్, రాష్ట్ర కమిటీ సభ్యుడు (ఎస్‌సీఎం) నూనె నరసింహ రెడ్డి అలియాస్ గంగన్న అలియాస్ సన్నా దాదా ఉన్నారు. 40 ఏళ్లకు పైగా అజ్ఞాతంలో పనిచేసిన ఈ అగ్రనేతలు లొంగుబాటు నిర్ణయం తీసుకున్నారు. దీంతో మావోయిస్టు తెలంగాణ రాష్ట్ర కమిటీ పూర్తిగా నిర్వీర్యం



అయినట్లు పోలీసులు ప్రకటించారు. ఈ నలుగురి లొంగుబాటుతో మావోయిస్టు పార్టీలో అగ్రస్థాయి బాధ్యతలు నిర్వహించిన ఇద్దరు కీలక నేతలు జనజీవన స్రవంతిలోకి వచ్చినట్లు డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. మావోయిస్టు పార్టీలో తెలంగాణకు చెందిన ఇంకా 11 మంది అజ్ఞాతంలో ఉన్నారని అన్నారు. వారు కూడా త్వరలో జనజీవనంలోకి రావాలని డీజీపీ కోరారు. ముప్పాళ్ల లక్ష్మణ్ రావు అలియాస్ గణపతి అడవుల్లో లేరని, బయట ఎక్కడో షెల్టర్ తీసుకున్నట్లు గుర్తించామన్నారు. తెలంగాణ ప్రభుత్వ పునరావాస పథకం ప్రకారం తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీపై రూ.25 లక్షలు, మల్లారాజి రెడ్డిపై రూ.25 లక్షలు, బడే చొక్కారావు, నూనె నరసింహా రెడ్డిలపై రూ.20 లక్షల చొప్పున నగదు రివార్డు మొత్తాన్ని వారికి అందజేస్తామని ప్రకటించారు. 2019లో తెలంగాణలో మావోయిస్టులు రిక్రూట్‌మెంట్ జరిగిందని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. 1982లో సీపీఐ (ఎంఎల్) పీపుల్స్ వార్‌లో చేరిన తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ దండకారణ్యంలో ఆయుధ దళ కార్యకలాపాలు నిర్వహించారు. 1984-89 మధ్య సిరోంచా, పెరిమిలి ప్రాంతాల్లో దళ కమాండర్‌గా పనిచేశారు. 1989లో డివిజనల్ కమిటీ సభ్యుడిగా, 2001లో సెంట్రల్ కమిటీ, సెంట్రల్ మిలిటరీ కమిషన్ సభ్యుడిగా, 2017లో సీఎంసీ ఇన్‌ఛార్జ్‌గా, తర్వాత పొలిట్ బ్యూరో సభ్యుడిగా(పీబీఎం) ఎదిగారు. 1970లలో ఉద్యమంలోకి వచ్చిన మల్లారాజి రెడ్డి..1980లలో డివిజనల్ కమిటీ, రాష్ట్ర కమిటీ స్థాయికి ఎదిగారు. 1990లో సీసీఎంగా నియమితులయ్యారు. మహారాష్ట్ర, దండకారణ్య ప్రాంతాల్లో కీలక బాధ్యతలు నిర్వహించారు. 2007లో పీబీ సభ్యత్వం, 2010-16 మధ్య ఛత్తీస్‌గఢ్-ఒడిశా సరిహద్దు స్పెషల్ జోనల్ కమిటీ ఇన్‌ఛార్జ్‌గా వ్యవహరించారు. 1996లో ఆర్‌ఎస్‌యూ ద్వారా పార్టీలో చేరి 1999-2000లో ఏటూరునాగారం-మహాదేవపూర్ ప్రాంతాల్లో పార్టీ సభ్యుడిగా పనిచేశారు. తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. తెలంగాణ, ఇతర ప్రాంతీయ కమిటీలలో కీలక బాధ్యతలు చేపట్టారు. నూనె నరసింహ రెడ్డి కూడా రాష్ట్ర కమిటీ స్థాయిలో కీలక పాత్ర పోషించారు. మావోయిస్టు అగ్రనేతలు నలుగురు నేడు తెలంగాణ పోలీసుల ముందు లొంగిపోయిన సంగతి తెలిసిందే. దేవ్‌జీ అలియాస్ తిప్పిరి తిరుపతి(పొలిట్ బ్యూరో కమిటీ మెంబెర్).. మల్లా రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్(సెంట్రమ్ కమిటీ మెంబెర్).. బడే చొక్కారావు అలియాస్ దామోదర్ అలియాస్ జగన్(తెలంగాణ స్టేట్ సెక్రటరీ).. నూనె నరసింహారెడ్డి అలియాస్ గంగన్న సన్ను దాదా (స్టేట్ కమిటీ మెంబర్) పోలీసుల ముందు లొంగిపోయారు. పోలీసులు ఈ నలుగురినీ మంగళవారం మీడియా ముందుకు తీసుకువచ్చారు.

# గణపతి ఆచూకీ కనుగొన్న పోలీసులు

### నేపాల్‌లో ప్రవాసంలో ఉన్నట్లుగా గుర్తింపు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

:కొన్ని దశాబ్దాల పాటు మావోయిస్టు పార్టీని నడిపించిన అగ్రనేత గణపతి అలియాస్ ముప్పాళ్ల లక్ష్మణ రావు ఆచూకీ లభ్యమైంది. గత కొన్నేళ్లుగా భారత్ పొరుగునున్న నేపాల్‌లో ఆయన మకాం వేశారు. తీవ్ర అనారోగ్యంతో ఆయన బాధపడుతున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఆయన నడవలేని పరిస్థితిలో ఉన్నారు. అయితే గణపతిని భారత్‌కు రప్పించేందుకు తెలంగాణ పోలీసులు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. వృద్ధాప్యం కారణంగా మావోయిస్టు పార్టీ కార్యదర్శి పదవిని గణపతి వదిలిపెట్టిన సంగతి తెలిసిందే. మరో వైపు హైదరాబాద్‌లో పోలీస్ ఉన్నతాధికారుల ఎదుట నలుగురు కీలక మావోయిస్టులు లొంగిపోనున్నారు. మావోయిస్టు కేంద్ర కమిటీ సెక్రటరీ దేవ్ జీ అలియాస్ తిప్పిరి తిరుపతి, రాష్ట్ర కార్యదర్శి బడే చొక్కారావు, కేంద్ర కమిటీ సభ్యులు మల్లా రాజిరెడ్డితోపాటు నున్నె నరసింహారెడ్డిలు లొంగిపోనున్నారు. ఇటీవల ఆసీఫాబాద్ అడవుల్లో ఎస్ఐబీ ఎదుట దేవ్ జీతోపాటు మల్లా రాజిరెడ్డి లొంగిపోయిన సంగతి తెలిసిందే. అదీకాక దేవ్ జీతోపాటు పలువురు అగ్రనేతలు మధ్యప్రదేశ్ నుంచి ఛత్తీస్‌గఢ్ తెలంగాణ సరిహద్దుల్లోని కర్రెగుట్టలకు చేరుకున్నారంటూ నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. ఈ నేపథ్యంలో కర్రెగుట్టల ప్రాంతంలో భద్రతా బలగాలు కూంబింగ్ నిర్వహించాయి. ఈ సందర్భంగా జరిగిన ఎన్‌కౌంటర్‌లో పలువురు మావోయిస్టులు మరణించిన విషయం విదితమే. 2026, మార్చి 31 నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశిరచుకొంది. ఆ దిశగా వ్యూహాత్మకంగా అడుగులు వేసింది. దీంతో మావోయిస్టు ప్రభావిత రాష్టాల్లో భద్రతా బలగాలు నిరంతరం కూంబింగ్ చేపట్టాయి. ఈ సందర్భంగా జరిగిన పలు ఎన్‌కౌంటర్లలో వందలాది మంది మావోయిస్టులు మరణించారు. వేలాది మంది ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు. పలువురు అరెస్టయ్యారు. భద్రతా బలగాలతో జరిగిన ఎన్‌కౌంటర్‌లలో పలువురు అగ్రనేతలు సైతం మృతి చెందిన సంగతి తెలిసిందే. అయితే మావోయిస్టు అగ్రనేత గణపతి అలియాస్ ముప్పాళ్ల లక్ష్మణరావు పోలీసులకు చిక్కితే.. మావోయిస్టు పార్టీ చరిత్రగా మిగిలిపోయే అవకాశం ఉందనే ఒక చర్చ సాగుతోంది.

# ఎంతకాలం ఉంటానో తెలియదు..

### అయినా వెనకడుగు వేసే ప్రసక్తి లేదు

### నన్ను చంపడానికి అందరూ కాచుక్కూచున్నారు

### అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యాఖ్య

వాషింగ్టన్, అక్షరకలం ప్రతినిధి

నేను ఎంతకాలం ఉంటానో తెలియట్లేదు' అని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. ఇటీవల ఫ్లోరిడాలోని తన నివాసంలోకి ఓ సాయుధ దుండగుడు చొరబడిన ఘటనపై స్పందిస్తూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. మార్-ఎ-లాగో రిసార్ట్ లోకి తుపాకీతో చొరబడేందుకు ప్రయత్నించిన ఆగంతుకుడిని సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు కాల్చి చంపిన ఘటనపై డొనాల్డ్ ట్రంప్ తొలిసారి స్పందించారు. ఈ భద్రతా లోపంపై ఆయన కాస్త ఆందోళన, మరికాస్త వ్యంగ్యంగా మాట్లాడుతూ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు హాట్ టాపిక్ అయ్యాయి. వైట్ హౌస్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న ట్రంప్.. నేను ఇంకా ఎంతకాలం ఇక్కడ ఉంటానో నాకు తెలియదు. నా కోసం తుపాకులు పట్టుకుని ఎంతమంది వేచి చూస్తున్నారో చూశారుగా ?‘ అని వ్యాఖ్యానించారు. గొప్ప నాయకులకే ఇలాంటి ముప్పు ఉంటుందని, అబ్రహం లింకన్, కెన్నడీ వంటి 'ప్రభావశీల' అధ్యక్షులనే లక్ష్యంగా చేసుకుంటారని చెప్పారు. బహుశా నేను కొంచెం తక్కువ ప్రభావశీల నాయకుడిగా ఉంటే బాగుండేదేమో.. కాసేపు సాధారణ అధ్యక్షుడిలా ఉందాం అని చమత్కరించారు. ఫిబ్రవరి 22 తెల్లవారుజామున 1:30 గంటల సమయంలో ఆస్టిన్ టక్కర్ మార్టిన్ (21) అనే యువకుడు షాట్ గన్, ఇంధనం క్యాన్‌తో మార్-ఎ-లాగో ప్రహరీని దాటేందుకు ప్రయత్నించాడు. భద్రతా దళాలు హెచ్చరించినప్పటికీ, అతడు లొంగకుండా తుపాకీని ఎక్కుపెట్టడంతో సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో మార్టిన్ అక్కడికక్కడే మరణించాడు. ఆ సమయంలో ట్రంప్ దంపతులు వైట్ హౌస్‌లో ఉన్నారు. గతంలో కూడా ట్రంప్‌పై రెండుసార్లు హత్యాయత్నాలు జరిగిన విషయం తెలిసిందే. తాజా ఘటనలో చనిపోయిన యువకుడు ఎప్ స్టీన్ ఫైల్స్ విడుదలకు సంబంధించి ప్రభుత్వంపై అసహనంతో ఉన్నట్లు కొన్ని టెక్ట్స్ మెసేజ్‌ల ద్వారా వెల్లడయ్యింది.తనపై జరుగుతోన్న వరుస హత్యాయత్నాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆందోళన వ్యక్తం చేశారు. తనను హత్య చేయడానికి చాలా మంది ప్రయత్నాలు చేస్తున్నారని.. ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే తాను ఎంత కాలం ఉంటానో కూడా తెలియట్లేదన్నారు. ఇటువంటి షూటర్లు సాధారణ అధ్యక్షుల జోలికి వెళ్లరని.. కేవలం అసాధారణ విజయాలు సాధించే అధ్యక్షులనే లక్ష్యంగా చేసుకుంటారని అన్నారు. ఇలాంటి ఎన్ని బెదిరింపులకు పాల్పడినా.. తాను తీసుకునే నిర్ణయాలపై ఏ మాత్రం వెనక్కి తగ్గబోనన్నారు.2024 జులైలో ఎన్నికల ప్రచారంలో ఉన్న ఆయనపై ఓ వ్యక్తి కాల్పులు జరిపాడు. ఆ ఘటనలో ట్రంప్ చెవి భాగం నుంచి తూటా దూసుకెళ్లింది. ఆ తర్వాత ఓసారి ట్రంప్ పామ్ బీచ్ గోల్ఫ్ కోర్స్‌లో రైఫిల్‌తో అనుమానాస్పదంగా ఉన్న ఓ వ్యక్తినీ పోలీసులు అరెస్టు చేశారు.

# ఎఐ సమ్మిట్‌లో కాంగ్రెస్ నిరసనలు

### యూత్ కాంగ్రెస్ చిల్లర చేష్టలపై విమర్శలు

### యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు చిబ్ అరెస్ట్

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

ఢిల్లీలోని భారత్ మండపంలో ఇటీవల జరిగిన ఎఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026 సందర్భంగా యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు చేసిన 'షర్ట్‌లెస్' నిరసనకు సంబంధించి.. యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఉదయ్ భాను చిబ్‌ను ఢిల్లీ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ నిరసన గురువారం సమ్మిట్ ఎగ్జిబిషన్ హాల్‌లో జరిగిన సంగతి తెలిసిందే. ఐదుగురు యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు షర్టులు విప్పేసి, ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేస్తూ, భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందానికి వ్యతిరేకంగా సందేశాలు రాసిన టీ-షర్టులు పట్టుకొని నిరసన తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీపై ఆరోపణలు గుప్పించారు. సెక్యూరిటీ సిబ్బంది.. వారిని వెంటనే బయటకు తీసుకెళ్లారు. ఈ ఘటన తర్వాత ఏడుగురు కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేశారు.మంగళవారం ఢిల్లీ పోలీసులు ఉదయ్ భానును అరెస్టు చేశారు. ఆయన్ను తిలక్ మార్గ్ పోలీస్ స్టేషన్‌లో 15 గంటలకు పైగా విచారించిన తర్వాత అరెస్ట్ చేశారని సమాచారం. దీంతో ఈ కేసులో మొత్తం అరెస్ట్‌ల సంఖ్య ఎనిమిదికి చేరింది. పోలీసులు ఆయనపై.. కుట్రలో పాత్ర ఉందని, విచారణకు సహకరించలేదని, తప్పుదారి పట్టించే ప్రయత్నం చేశారని ఆరోపించారు. త్వరలోనే కోర్టులో ప్రవేశపెట్టనున్నారు. భూపేశ్ బాఘేల్ వంటి సీనియర్ నేతలు ఈ అరెస్ట్‌ను తీవ్రంగా ఖండించారు. 'ప్రజాస్వామ్యంలో యువత ప్రశ్నలు వేయడం, నిరసన తెలపడం నేరం కాదు,అది ప్రజాస్వామ్య ఆయుధం' అని బాఘేల్ అన్నారు. ఈ అరెస్ట్‌లను అరాచక, అన్యాయ చర్యలుగా పేర్కొన్నారు. నిరసన శాంతియుతం గా జరిగిందని, యువత బాధలను బయటపెట్టడమే ఉద్దేశ్యమని కాంగ్రెస్ వర్గాలు వాదిస్తున్నాయి. బీజేపీ నేత ప్రదీప్ భండారి ఈ నిరసనను 'నేక్డ్ యాంటీ-ఇండియా ప్రొటెస్ట్' అని మండిపడ్డారు. కాంగ్రెస్‌ను యాంటీ-ఇండియా, యాంటీ-గ్రోత్ పార్టీగా విమర్శించారు. 'యువతకు కాంగ్రెస్ 'నంగి' పార్టీగా కనిపిస్తోంది' అని ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఎఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026 భారతదేశంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో జరుగుతున్న చర్చలు, ప్రదర్శనలకు సంబంధించింది. దీనిని అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ఈవెంట్‌గా చూస్తున్నారు. అయితే.. ఈ నిరసన వెనుక రాజకీయ కుట్ర కోణం ఉందని, దేశం పరువు మంటగలపాలన్నది వీరి పన్నాగమని బీజేపీ వర్గాలు మండిపడు తున్నాయి.



# 5 నిముషాల ఆలస్యాన్ని పరిగణిస్తాం

### అరగంట ముందే కేంద్రాలకు చేరుకోవాలి

### పకడ్బందీగా పరీక్షల నిర్వహణ

### కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎస్

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

రాష్ట్రంలో జరుగనున్న ఇంటర్ మీడియట్, ఎస్.ఎస్.సి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ప్రరీక్ష ప్రారంభం తర్వాత ఐదు నిమిషాల వరకు హాజరయ్యేందుకు అనుమతినిస్తున్నట్టు ప్రభుత్వం తెలిపింది. ఇంటర్, పదవ తరగతి పరీక్షల నిర్వహణపై రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లు, ఎస్.పీ లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య , పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ లు ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు. ఈ సందర్భంగా సి.ఎస్ రామకృష్ణా రావు మాట్లాడుతూ , ఫిబ్రవరి 25 వ తేదీ నుండి ఇంటర్ పరీక్షలు మార్చి 14వ తేదీ నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభమవుతున్నాయని, ఈ పరీక్షల నిర్వహణలో ఏవిధమైన అవకతవకలు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్లను ఆదేశించారు. ఈసారి పరీక్షలకు నిర్ణీత సమయానికన్నా ఐదు నిమిషాల తర్వాత కూడా పరీక్ష కేంద్రాలకు విద్యార్థులను అనుమతిస్తూ నిర్ణయం తీసుకున్నామని స్పష్టం చేశారు. ప్రతీ పరీక్ష కేంద్రం వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని , గతంలో ఉన్న వివాదాస్పద పరీక్షా కేంద్రాలపై మరింత విజిలెన్ట్ గా ప్రత్యేక దృష్టి సాధించాలని అన్నారు. ప్రతీ పరీక్ష కేంద్రంలో కనీస సౌకర్యాలైన తాగునీరు, విద్యుత్, టాయిలెట్ ల సౌకర్యాలు కల్పించడంతో పాటు సి.సి టీవీ లను ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతీ కేంద్రం లో ఒక ఏ.ఎన్.ఎం , ఫస్ట్ ఎయిడ్ కిట్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. ఏ ఒక్క విద్యార్థి కూడా నేలపై కూర్చొని పరీక్ష రాయకూడదని అన్ని కేంద్రాలలో బెంచీలు ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్షల నిర్వహణలో పోలీస్, రెవెన్యూ తదితర శాఖల అధికారులతో సమన్వయంతో పనిచేయాలన్నారు. విద్యా శాఖ అధికారులు కాకుండా ఇతర శాఖల అధికారులతో సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ లను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. రాష్ట్ర విద్య శాఖ కార్యదర్శి యోగితా రాణా మాట్లాడుతూ, ఈ సారి ఇంటర్ పరీక్షలకు 4,89,055 మంది ఫస్ట్ ఇయర్ కు 4,53,832 మంది విద్యార్థులు సెకండ్ ఇయర్ కు హాజరవుతున్నారని అదేవిధంగా 5,28,239 మంది పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు. పరీక్షా కేంద్రాలకు సెల్ ఫోన్ లు ఇతర ఎలక్ట్రానిక్ గా÷-జడెట్ లను అనుమతించడం లేదని కేవలం పరీక్ష కేంద్రం ఛీఫ్ సూపరింటెండెంట్ కు మాత్రమే ఎమ్జర్గ్గ÷న్సీ పరిస్థితులలో ఉపయోగించడానికి సెల్ ఫోన్ ను అనుమతిస్తున్నట్టు తెలిపారు. ప్రతీ కేంద్రం వద్ద మొదటి సారిగా క్లోక్ రూమ్ లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఏపరీక్షా కేంద్రంలో నైనా ఏవిధమైన అవకతవకలకు పాల్పడితే సంబంధిత అధికారులు, సిబ్బంది పై కఠిన చర్యలు



చేపట్టనున్నట్టు హెచ్చరించారు. ప్రతీ పరీక్ష ప్రశ్న పత్రానికి ప్రత్యేకంగా ఖ్యూ.ఖ్యూ కోడ్, సీరియల్ నెంబర్ ఉంటుందని పరీక్ష ప్రారంభానికి 15 నిమిషాల ముందుగా మాత్రమే ప్రశ్నా పత్రాలను ఓపెన్ చేయాలని స్పష్టం చేసారు. మొదటి సారిగా విద్యార్థుల హాల్ టికెట్లను వాట్సాప్ ద్వారా పంపడమే కాకుండా వెబ్‌సైట్ ద్వారా డౌన్ లోడ్ చేసుకునే సౌకర్యాన్ని కల్పించామని వెల్లడించారు. కాగా, రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్లను ఆదేశించారు.

# నేటినుంచి ఇంటర్ పరీక్షలు

### భారీగా ఏర్పాట్లు చేసిన బోర్డు

### పరీక్షా కేంద్రాలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

ఇంటర్ వార్షిక పరీక్షలు ఈ నెల 25, బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు ఇంటర్ బోర్డు ఏర్పాట్లు పూర్తి చేసింది. బుధవారం నుంచి ప్రథమ, గురువారం నుంచి ద్వితీయ సంవత్సరం పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లన్నీ పూర్తి చేశామని ఇంటర్ విద్య కార్యదర్శి కృష్ణ ఆదిత్య తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో మొత్తం 1495పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఫస్టియర్‌లో 489126 మంది, సెకండియర్‌లో 507949 మంది కలిపి మొత్తం 997075 మంది పరీక్షలకు హాజరుకానున్నారని వెల్లడించారు. పరీక్ష కేంద్రానికి 5 నిమిషాలు ఆలస్యంగా వచ్చినా అనుమతిస్తామని తెలిపారు. విద్యార్థుల రవాణాకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతుందని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు, గోడ గడియారాలు ఏర్పాటు చేశామన్నారు. పరీక్షల సమయంలో ఒత్తిడి, ఆందోళన, మానసిక ఆవేదన లాంటి సమస్యలను అధిగమించేందుకు 14416, 80693 91416 నెంబర్లను అందుబాటులోకి తెచ్చామని, విద్యార్థులు ఈ నెంబర్లకు ఫోన్ చేసి కౌన్సెలింగ్ సేవలు పొందవచ్చని కృష్ణ ఆదిత్య తెలిపారు.

# రెండేళ్లుగా దేవాదుల నుంచి ఒక్క ఎకారా పారలేదు

### సాగునీరు అందించిన పాపాన పోలేదు


### నత్తనడకన వరంగల్ సూపర స్పెషాలిటీ నిర్మాణం

### అసెంబ్లీలో మైక్ కట్ చేయకుండా చర్చించడానికి సిద్ధం

### వరంగల్ ఆస్పత్రి నిర్మాణాలను పరిశీలించిన హరీష్ రావు

వరంగల్, అక్షరకలం ప్రతినిధి

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలో దేవాదుల నుంచి ఒక్క ఎకరా భూమినీ సేకరించలేదని, సాగునీరూ అందించలేదని మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. మంత్రుల మాటలకు, సీఎం మాటలకు పొంతన లేదన్నారు. ఈ ప్రభుత్వానికి డేట్‌లు, డెడ్‌లైన్‌లు మాత్రమే మారుతున్నాయని హరీశ్ రావు అన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీశ్ రావు మరోసారి విరుచుకుపడ్డారు. మంగళవారం వరంగల్‌లో నిర్మాణంలో ఉన్న 24 అంతస్తుల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులను మాజీ మంత్రి పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. దేవాదుల ప్రాజెక్ట్‌ను తాము సందర్శించిన వెంటనే సీఎం రివ్యూ చేశారని.. తాము తట్టిలేపితేనే సీఎం నిద్ర లేస్తున్నారని వ్యాఖ్యానించారు. దేవాదుల ప్రాజెక్ట్ మొదటి ప్రాధాన్యమని చెబుతూనే పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. గోదావరి నీళ్లను పొలాలకు మళ్లించింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని.. కాంగ్రెస్ ఏమీ చేయలేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పేర్కొన్నారు. అసెంబ్లీలో కెమెరా తిప్పకుండా, మైక్ కట్ చేయకుండా చర్చించే దమ్ము సీఎంకు ఉందా అని ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు. దేవాదుల ప్రాజెక్ట్‌లో 90 శాతం పనులు పూర్తయ్యాయని, 10 శాతం మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయని.. త్వరలో పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. పేదల కోసం కేసీఆర్ హెల్త్ సిటీ నిర్మిస్తే.. రేవంత్ రెడ్డి ఫ్యూచర్ సిటీ కోసం పనిచేస్తున్నారని విమర్శించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం రేవంత్ రెడ్డిదని.. పేదల కోసం పనిచేసే ఆలోచన కేసీఆర్‌ది అని ఆరోపించారు. వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిపై



నిర్లక్ష్యం చేయవద్దని హరీశ్ రావు అన్నారు. కేసీఆర్‌కు పేరు వస్తుందని పనులు చేయట్లేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ నేరపూరిత నిర్లక్ష్యం కారణంగా ఆసుపత్రి ప్రారంభం కావట్లేదని విమర్శించారు. రెండేళ్లు ఓపిక పట్టామని.. ఇక నిలదీస్తామని, గల్లా పట్టి అడుగుతామని హెచ్చరించారు. అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే బీఆర్ఎస్ నిరసన దీక్షలకు దిగుతుందని వార్నింగ్ ఇచ్చారు. వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో ఏడాదిన్నరగా గుండె శస్త్ర చికిత్సలు ఆగిపోయాయని తెలిపారు. ఎంజీఎంలో 3 ఆక్సిజన్ జనరేషన్ ప్లాంట్లు పెట్టామని, ఇప్పుడు ఒక్కటి కూడా పనిచేయట్లేదని ఆయన విమర్శలు గుప్పించారు.

# జిహెచ్ఎంసిలోనూ పాగా వేస్తాం

### ప్రజా సమస్యలను ప్రజల్లోకి తీసుకు వెళతాం

### కేంద్రమంత్రి బండి సంజయ్ వెల్లడి

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల ముందు ఉంచుతామని కేంద్రమంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో బిజెపి విజయం సాధిస్తుందని అన్నారు. కాంగ్రెస్ రెండేళ్ల వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకుని వెళతామని అన్నారు. భాగ్యలక్ష్మి అమ్మవారి ఆశీస్సులతోనే కరీంనగర్‌లో మేయర్ పీఠాన్ని కైవసం చేసుకున్నామని కేంద్ర మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. పాతబస్తీలోని భాగ్యలక్ష్మి ఆలయం వద్ద మొక్కులు తీర్చుకునేందుకే కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని కార్పొరేటర్లు, కౌన్సిలర్లతో కలిసి ఆలయానికి వచ్చినట్లు తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. భాగ్యలక్ష్మి ఆలయం ఎంతో పవర్‌ఫుల్ అని, భవిష్యత్తులో బీజేపీ అధికారంలోకి వస్తే పంజాబ్‌లోని స్వర్ణ దేవాలయం తరహాలో ఈ ఆలయాన్నీ గో÷–డలెన్ టెంపుల్‌గా అభివృద్ధి చేస్తామన్నారు. పాతబస్తీ హిందువులకు భాగ్యలక్ష్మి అమ్మవారు రక్షణగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. గతంలో ప్రజా సంగ్రామ యాత్రను భాగ్యలక్ష్మి అమ్మవారి ఆశీస్సులతో ప్రారంభించామని, కేసీఆర్ ప్రభుత్వ అడ్డంకులను ఎదుర్కొని 1640 కిలోమీటర్ల పాదయాత్రను విజయవంతంగా పూర్తి చేశామని బండి సంజయ్ తెలిపారు. హైదరాబాద్‌లో హిందూ సమాజానికి ఏ ఆపద వచ్చినా అడ్డుకునేందుకు బీజేపీ సిద్ధంగా ఉందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్ర విమర్శలు చేసిన బండి సంజయ్.. ఆలయాలపై దాడులు జరుగుతున్నా ప్రభుత్వం స్పందించడం లేదని ఆరోపించారు. సికింద్రాబాద్ ముత్యాలమ్మ ఆలయం, బంజారాహిల్స్ పెద్దమ్మ ఆలయం, శంషాబాద్ ఆలయాలపై దాడులు జరిగాయన్నారు. బాన్సువాడలో హిందువులపై రాళ్లదాడి జరిగినా బాధ్యులపై చర్యలు తీసుకోవడం లేదని, అమాయకులను అరెస్ట్ చేయడం సరికాదని కేంద్ర మంత్రి మండిపడ్డారు. పోలీసులు అక్రమ అరెస్టులను ఆపాలని హెచ్చరించారు. అవసరమైతే తానే బాన్సువాడకు వెళ్లి హిందువులకు రక్షణగా నిలుస్తానన్నారు. హైదరాబాద్ అభివృద్ధి కేంద్ర నిధులతోనే జరుగుతోందని, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. ఉద్యోగులకు బకాయిలు, మహిళలకు ఆర్థిక సాయం, నిరుద్యోగ భృతి వంటి హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# నిరుపేద కుటుంబానికి అండగా వంగ రాజేశ్వర్ రెడ్డి

**అక్షర కలం సిద్దిపేట ఫిబ్రవరి 24:**



సిద్దిపేట నియోజకవర్గంలోని చిన్నకోడూరు మండలం చెర్ల అంకిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం అయిన పాము సరోజన,రాజు కూతురు వివాహానికి రూ.5,000/- ఆర్థిక సహాయాన్ని వంగ రాజేశ్వర్ రెడ్డి పంపారు.ఇట్టి సహాయాన్ని పడిగె లింగం ముదిరాజు వారి నివాసంలో కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, తమ కూతురు వివాహానికి ఆర్థికంగా తోడ్పాటునిచ్చిన వంగ రాజేశ్వర్ రెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజల సమస్యలను అర్థం చేసుకుని, అవసరమైన సమయంలో అండగా నిలుస్తున్న ఆయన సేవాభావాన్ని అభినందించారు.

# ఆల్ ది బెస్ట్ ఇంటర్మీడియట్ విద్యార్థులకు శుభాశిస్సులు.. ఇన్చార్జి పూజల హరికృష్ణ

**అక్షర కలం సిద్దిపేట ఫిబ్రవరి 24:**



రేపటి నుంచి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో పరీక్షలు వ్రాసే సిద్దిపేట జిల్లా విద్యార్థిని,విద్యార్థులకు సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పూజల హరికృష్ణ ఆల్ ది బెస్ట్ చెప్పారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షలు రాసే విద్యార్థిని విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో రాయాలని మీరు కష్టపడి చదివిన దాన్ని ఇష్టంతో రాసి మంచి ఉత్తీర్ణత సాధించాలని కోరుకుంటున్నాను.అని మీ మంచి భవిష్యత్తు కి ఇది పునాది లాంటిదని పరీక్షలు బాగా రాసి మీ తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చివారి యొక్క కలలను నిజం చేయాలని ఆకాంక్షించారు.అదే విధంగా మంచి ఉత్తీర్ణత సాధించి తల్లి తండ్రులకు, మీ అధ్యాపకులకు, సిద్దిపేట జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు.

# ఆంగ్ల ఉపన్యాసపోటీలలో సత్తా చాటిన నర్మెట విద్యార్థులు

**అక్షర కలం సిద్దిపేట ఫిబ్రవరి 24:**

స్కిల్ ఇన్ విలేజ్ కాకతీయ సాండ్ బాక్స్, దేశ్ పాండే ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిజామాబాద్ లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఆంగ్ల ఉపన్యాస పోటీలలో నర్మెట్ట విద్యార్థులు విజయం సాధించారు.ఈ పోటీల్లో రాష్ట్ర వ్యాప్తంగా 3400మంది విద్యార్థులు పాల్గొనగా అందులో నుండి జిల్లా స్థాయికి నర్మెట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి 10 మంది ఎంపిక అయ్యారు. అందులో నుండి రాష్ట్రస్థాయికి ఇద్దరు విద్యార్థులు పోటీ పడి రెండవ మరియు మూడవ బహుమతులు కైవసం చేసుకోన్నారు. జిల్లా స్థాయి లో నిర్వహించిన పోటీల్లో జూనియర్స్ విభాగంలో 5 మంది సీనియర్స్ నుండి 5 మంది గెలుపొందడం జరిగింది, సీనియర్స్ విభాగం లో ఎనిమిదవ తరగతి కి చెందిన శివకుమార్ మరియు ఆరవ తరగతికి చెందిన శరణ్య




గెలుపొందరు.రాష్ట్ర స్థాయిలో విజయం సాధించి వచ్చిన విద్యార్థులను నంగునూరు మండల ఎంఈవో తగిరెడ్డి దేశి రెడ్డి మరియు పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేశారు, ఇలాంటి విజయాలు మరెన్నో సాధించాలని విద్యార్థులను మరియు ఎస్ వి ఐ టీచర్ మాంకాల సంధ్య ను అభినందిస్తూ, విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల రిలే నిరాహార దీక్ష ; - భారతీయ కిసాన్ సాంగ్ ఆధ్వర్యంలో ;

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఫిబ్రవరి,24)**




నారాయణపేట జిల్లా కోర్టు ముందు న్యాయవాదులకు పరిరక్షణ చట్టం తీసుకురావాలని రిలే నిరాహార దీక్షలు బార్ అసోసియేషన్ అధ్యక్షులు దామోదర్ గౌడ్ ఆధ్వర్యంలో చేస్తున్న సందర్భంగా ఈరోజు భారతీయ కిసాన్ సాంగ్ జిల్లా కమిటీ సభ్యుల తరపున రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెంకోబ ఆధ్వర్యంలో సంఘీభావం తెలపడం జరిగింది న్యాయవాదులకు పరిరక్షణ చట్టం తీసుకురావాలని న్యాయవాదుల సంఘం అధ్యక్షులు కేంద్ర న్యాయ సలహా న్యాయవాది రఘువీర్ యాదవ్ మరియు నందు నామాజీ కేంద్ర న్యాయ సలహాదారు అడ్వకేట్ మహమ్మద్ సలీం అడ్వకేట్ ప్రభుత్వ ాాస్త్రజూ సతీష్ గౌడ్ అడ్వకేట్ సుజేంద్ర శెట్టి అడ్వకేట్ శివకుమార్ అడ్వకేట్ ప్రతాపరెడ్డి అడ్వకేట్ మునీర్ అన్వర్ ,వెంకట్రావు అడ్వకేట్ ఇతర అడ్వకేట్ లకు భారతీయ కిసాన్ సంఘ్ ద్వారా సంపూర్ణ మద్దతు తెలుపుతూ జిల్లా ఉపాధ్యక్షులు శాసమూల బాలప్ప యాదవ్ పట్టణ అధ్యక్షులు ఆకుల వెంకటప్ప జిల్లా సహకార దర్శి ప్రభు మిస్కిన్ పటేల్ రంగారెడ్డి నగర ఉపాధ్యక్షులు తంగు విశ్వనాథ్ రెడ్డి సహ కార్యదర్శి బాపనపల్లి రాము మండల అధ్యక్షులు గంప శ్రీనివాస జిల్లా సహకార దర్శి ఓబులాపురం మహిపాల్ రెడ్డి పగిడి మారి మాజీ అధ్యక్షులు నరసింహారెడ్డి సంఘీభావం తెలపడం జరిగినది న్యాయవాదులకు భారతీయ కిసాన్ సంఘ ఆధ్వర్యంలో నిమ్మరసం ఇచ్చి విరమణ చేయించడం జరిగింది రిలే నిరాహార దీక్షలు 27 తారీకు వరకు కొనసాగుతావని తెలియజేశారు.

# హన్వాడ కేజీబీ హాస్టల్‌పై అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

### విద్యార్థినుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి -- లోపాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశం

**మహబూబ్ నగర్. ఫిబ్రవరి 24. అక్షర కలం :**



మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీ) హాస్టల్‌ను అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేసి హాస్టల్ నిర్వహణ, వసతి, భోజన, విద్యా సదుపాయాలపై సమగ్రంగా పరిశీలించారు. విద్యార్థినులకు అందుతున్న సౌకర్యాల విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు. మొదటగా వంటశాలను పరిశీలించిన ఆయన, మెను ప్రకారం పోషకాహారం అందుతున్నదా లేదా అనే విషయంపై వార్డెన్‌ను ప్రశ్నించారు. ఆహార పదార్థాల నాణ్యత, నిల్వ విధానం, వంటగది పరిశుభ్రతపై వివరాలు తెలుసుకున్నారు. తాగునీటి సదుపాయం ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని, ఆహార నాణ్యతలో రాజీ పడకూడదని సూచించారు. తదుపరి హాస్టల్ గదులు, పడకలు, మరుగుదొడ్లు, స్నానాల గదులను తనిఖీ చేసి పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. విద్యార్థినుల ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. ప్రాంగణంలో పరిశుభ్రత మెరుగుపరచాలని, అవసరమైన మరమ్మతులు వెంటనే చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. విద్యార్థినులతో ముఖాముఖి మాట్లాడిన అదనపు కలెక్టర్, వారి సమస్యలు, అభిప్రాయాలను తెలుసుకున్నారు. చదువుకు అనుకూల వాతావరణం కల్పించడంలో ఎటువంటి లోటు ఉండకూడదని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు మరింత శ్రద్ధ వహించి విద్యార్థినులు ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్‌తో పాటు కేజీబీవీఎస్ఓ అనురాధ, విద్యాశాఖ అధికారులు, హాస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చుక్క సహస్ర జ్ఞాపకార్థం చలివేంద్రం ఏర్పాటు

**మందమర్రి, ఫిబ్రవరి 24 అక్షర కలం ప్రతినిధి:**




గత రెండు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన తన కుమార్తె చుక్క సహస్ర జ్ఞాపకార్థం ఆయన తండ్రి, పాత బస్టాండ్ హనుమాన్ వాటర్ వాష్ నిర్వాహకుడు చుక్క దామోదర్ పట్టణంలోని పాత బస్టాండ్ లో మంగళవారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చిన్నారి తండ్రి దామోదర్ మాట్లాడుతూ, తన కుమార్తె తమను వీడి రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఆమె స్మృతులు తమతోనే ఉన్నాయని కన్నీటి పర్యంతమయ్యారు. తన కుమార్తె జ్ఞాపకార్థం వేసవి కాలంలో దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో సైతం తన కుమార్తె పేరు మీద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. కుమార్తె జ్ఞాపకార్థం ఆమె పేరు మీద చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని పలువురు దామోదర్ ని అభినందించారు. వీరి మదిలో, సేవా కార్యక్రమాలలో చిన్నారి సహస్ర కలకాలం నిలిచి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ యోగా గురువు కొంపెల్లి రమేష్, పలువురు వ్యాపారులు పాల్గొన్నారు.

# 9 తులాల బంగారు ఆభరణాలను దొంగలించిన గుర్తు తెలియని వ్యక్తి

**అక్షర కలం నాగార్జునసాగర్ / నందికొండ**





గుర్తుతెలియని వ్యక్తి 9తులాల బంగారు ఆభరణాలను అపహరించిన ఘటన నాగార్జునసాగర్ లో చోటుచేసుకుంది.స్థానిక ఎస్.ఐ ముత్తయ్య తెలిపిన వివరాలప్రకారం సోమవారం 23 వ తేదీన ఉదయం 11 గంటలకు పైలాన్ కాలనీకి చెందిన కొమ్ము రాహెల్ కుమారి తన దగ్గర ఉన్న 9తులాల బంగారు ఆభరణాలను బ్యాంకులోని లాకర్ లో భద్రపరుచుటకు పైలాన్ కాలనీలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్.బి.ఐ)బ్యాంకు కు వెళ్లి తన వెంట తెచ్చుకున్న బ్యాగును పక్కన పెట్టి నీళ్లు తాగి వచ్చేసరికి బ్యాగులో ఉన్నటువంటి బంగారు ఆభరణాలను గుర్తు తెలియని వ్యక్తి దొంగలించినారని పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని సీసీ ఫుటేజీ ఆధారంగా దొంగ కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు స్థానిక విజయపురి టౌన్ ఎస్.ఐ జి.ముత్తయ్య తెలిపారు.

# మంత్రి వివేక్, ఎంపి వంశీకృష్ణ లను విమర్శించడం సిగ్గు చేటు

**మందమర్రి, ఫిబ్రవరి 24 అక్షర కలం ప్రతినిధి:**

క్యాతనపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ ఎంపిక విషయంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర కార్మిక, మైనింగ్, ఉపాధి కల్పన శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ లపై ఆరోపణలు చేయడం సిగ్గుచేటని వెంటనే వాటిని విరమించుకోవాలని కాంగ్రెస్ నాయకులు సూచించారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం బి 1 క్వార్టర్ వద్ద మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సోత్కు సుదర్శన్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పుల్లూరి లక్ష్మణ్, జిల్లా నాయకులు పైడిమల్ల నర్సింగ్ లు మాట్లాడుతూ, ఇటీవల మీడియా ద్వారా వస్తున్న సమాచారానికి సంబంధించి, క్యాతనపల్లి చైర్ పర్సన్ ఎన్నిక విషయంలో బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అసత్య ఆరోపణలని, వాటిని పట్టణ కాంగ్రెస్ పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. క్యాతనపల్లి మున్సిపల్ లో కాంగ్రెస్ పార్టీకి 7 గురు కౌన్సిలర్లు ఉన్నారని, బిఆర్ఎస్ – సిపిఐ కూటమికి 14 మంది కౌన్సిలర్లు ఉన్నారని, అయినప్పటికీ చైర్ పర్సన్ ఎన్నిక విషయంలో భయం ఎందుకని ప్రశ్నించారు. బిఆర్ఎస్ – సిపిఐ కూటమిలో ఉన్న 14 మంది కౌన్సిలర్లలో ఇద్దరిని బాల్క సుమన్ బలవంతంగా బెదిరించి, వారిని ఒక చోట నిర్బంధించి, కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయకూడదని ఒత్తిడి తెచ్చినట్లు ఆరోపించారు. చైర్ పర్సన్ ఎన్నిక సందర్భంగా బెదిరింపులకు గురైన సభ్యులు ఎన్నిక సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి చేతులు ఎత్తి ఓటు వేస్తారో, మున్సిపల్ చైర్మన్ పదవి జారిపోతుందనే భయంతోనే కావాలనే క్యాతనపల్లి ఫ్లైఓవర్ వద్ద మంత్రి వాహనంపై, పోలీసుల వాహనాలపై, పోలీసులపై, అలాగే కాంగ్రెస్ పార్టీ



కార్యకర్తలపై రాళ్ల దాడికి పాల్పడ్డారని విరుచుకు పడ్డారు. బిఆర్ఎస్ నాయకులకు భయం లేకపోతే, చైర్మన్ పదవి మీకే వస్తుందని నమ్మకం ఉంటే, ఇలాంటి దాడులు చేయాల్సిన అవసరం ఎందుకని ప్రశ్నించారు. ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమైన చర్య అని మండి పడ్డారు. దాడుల సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలు శాంతి యుతంగా వ్యవహరించారని , అనవసర ఆరోపణలు, దాడులు చేస్తే ప్రజలే తగిన బుద్ధి చెప్తారని స్పష్టం చేశారు. మంత్రి పై అనవసర విమర్శలు చేస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# గ్రామస్థాయి పరిపాలనలో జిపిఓల పాత్ర కీలకం

### జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 24:**

ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తూ గ్రామస్థాయి పరిపాలనలో జిపిఓల పాత్ర కీలకమైనదని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య తెలిపారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భావన సమావేశ మందిరంలో జిపిఓ, ఆర్ఐయాప్ పై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి తహశీల్దార్ మల్లికార్జున్, ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ సునీల్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, గతంలో విఆర్ఓ, విఆర్ఏ లుగా సేవలు అందించిన వారు గ్రామంలో జరిగే అన్ని విషయాలను ప్రభుత్వానికి అందించి ప్రజా సంక్షేమం కోసం చర్యలు తీసుకునేందుకు గ్రామ పాలన అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు. గ్రామస్థాయిలో ధ్రువపత్రాల జారీ, లబ్ధిదారుల ఎంపిక జిపిఓ ల ద్వారా చేయడం జరుగుతుందని తెలిపారు. కులం, ఆదాయం ఇతర ధ్రువపత్రాల కొరకు మీ సేవా ద్వారా అందిన దరఖాస్తులను యాప్ ద్వారా పరిశీలించి పరిష్కరించవచ్చని, తద్వారా సమయం ఆదావుతుందని, పారదర్శకంగా ఉంటుందని తెలిపారు. భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చి పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో ప్రజలకు సేవ చేయడమే ధ్యేయంగా అధికారులు పనిచేయాలని తెలిపారు. దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాలని, గత అనుభవం దృష్ట్యా రికార్డులపై గ్రామ పాలన అధికారులు అవగాహన కలిగి ఉన్నారని, ఈ



మేరకు సమస్యల పరిష్కారం వేగవంతం అవుతుందని, పారదర్శకంగా విధులు నిర్వహించాలని తెలిపారు. గ్రామస్థాయిలో సర్వేయర్ కు సహాయకులుగా వెళ్లవలసి ఉంటుందని, తద్వారా గ్రామ సంబంధిత భూములపై అవగాహన పొందుతారని, గ్రామ పాలన అధికారులు తమ విధులు, అధికారాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. విరాసత్, ముటేషన్ల విషయంలో మోకా మీద విచారణ జరపాలని సూచించారు. విధుల విషయంలో అలసత్వం వహిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# మాదకద్రవ్యాలపై యుద్ధం ప్రకటించాలి !

మాదక ద్రవ్యాలను అరికట్టేందుకు చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదు. అడపాదడపా గంజాయిని, ఇతర మత్తు పదార్థాలను పట్టుకుంటున్నా..అదేమంత పెద్ద మొత్తంలో కాదని తెలుస్తోంది. చాపకింద నీరులా ఈ వ్యాపారం మూడుపువ్వులు ఆరుకాయలుగా విస్తరిస్తోంది. రోజూ ఎక్కడోచోట దాడుల్లో మత్తు పదార్థాలను పట్టుకుంటూనే ఉన్నారు. అయినా రవాణా ఆగడం లేదు. దొరికిన వారిని ఎన్‌కౌంటర్ చేస్తే తప్ప రవాణా ఆగదేమో అన్న ఆందోళన కలుగుతోంది. నిరుద్యోగులు దీనిని ఓ ఉపాధిగా ఎంచుకోవడం వల్లనే రవాణా సులభంగా మారింది. దీనికితోడు దీంతో డబ్బులు కూడా బాగా రావడంతో యువత దీనిని ఉపాధిగా ఎంచుకుని ఈ ఉచ్చులో దిగుతున్నారు. దీనికి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు కూడా ఓ కారణంగా చూడాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా పెద్ద ఎత్తున ఆపరేషన్ చేపట్టాల్సి ఉంది. యువత పెడమార్గం పట్టకుండా వారికి ఉపాధి చూపాలి. స్కూలుస్థాయిలోనే పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలి. కాలేజీల్లో నిఘా పెంచాలి. తెలుగు రాష్ట్రాల్లో ఈగిల్ టీమ్‌లు పనిచేస్తున్నా పరిస్థితికి అడ్డుకట్ట పడడం లేదు. ముఖ్యంగా యువత మత్తుకు అలవాటు పడి దుర్మార్గాలకు దిగుతున్నారు. మత్తు మనిషిలోని విచక్షణను హరించి వేస్తోంది. ఎలాంటి దారుణాలకు దారి తీస్తుందో చెప్పటానికి అన్నమయ్య జిల్లా మదనపల్లెలో ఇటీవల జరిగిన బాలిక హత్యాచార దుర్మార్గం ఓ హెచ్చరిక కావాలి. ఇదొక్కటే కాదు ఇలాంటి ఘటనలు చాలానే జరుగుతున్నాయి. మత్తులో ఓ మైనార్ బాలికను కొందరు సామూహిక అత్యాచచరం చేసారు. అభంశుభం తెలియని పసిపాపను చిదిమేసిన ఘటనలో కులవర్ధన్ అనే దుర్మార్గుడు ఆత్మహత్ చేసుకున్నా సంతోషించడానికి లేదు. నెల్లూరు నగరంలో పట్టపగలే అందరూ చూస్తుండగానే– పెంచలయ్య అనే ప్రజాకళాకారుడిని గంజాయి మూక పొట్టన పెట్టుకొంది. నిజామాబాద్ జిల్లాలో ఎక్సైజ్ శాఖ కానిస్టేబుల్ సౌమ్యను ఈ ఏడాది జనవరిలో మత్తు మాఫియా కారుతో గుద్ది, ప్రాణాలు బలిగొంది. గంజాయికి అలవాటు పడ్డ ముఠాలు హత్యలకు, అత్యాచారాలకు పాల్పడుతున్న దారుణ ఉదంతాలు తరచూ చూస్తూనే ఉన్నాం. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి అంటకాగుతూ ఈ ముఠాలు తమ దౌర్జన్యాలను చెలాయిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యను తీవ్రంగా పరిగణనలోకి తీసుకోవాలి. పైపై చర్యలతో ఈ గంజాయి సామ్రాజ్యం



నశించిపోదని గ్రహించాలి. అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని ఒక ఖచ్చితమైన కార్యాచరణ రూపొందించాలి. గంజాయి, ఇతర మాదకద్రవ్యాలతో సంబంధం ఉన్న ముఠాలను పార్టీల నుంచి వెలివేయాలి. రాజకీయ దన్నుతో విర్రవీగుతున్న గంజాయి సామ్రాజ్యాన్ని సామాజికంగా, రాజకీయంగా అన్ని విధాలా ఒంటరిపాటు చేసినప్పుడే ? దాని నియంత్రణ, నిర్మూలన సాధ్యమవుతుంది. ఈ ఘటన యువతలో మార్పు తీసుకుని వస్తుందని అనుకోవడం భ్రమే అవుతుంది. తెలుగు రాష్ట్రాల్లో మాదక ద్రవ్యాల విచ్చలవిడి వినియోగం ఆందోళన కలిగించేలా ఉంది. దాని నియంత్రణకు,నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నా లాభం లేకుండా పోతోంది. ఉభయ తెలుగు రాస్త్రాల్లో వరుస ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. వరుసపెట్టి ఈ తరహా దారుణాలు జరుగు తున్నందుకు కఠిన చర్యలు తీసుకోకపోవటం క్షంతవ్యం కాదు. వరుసగా జరుగుతున్న చాలా నేరాల వెనుక మత్తు, మాదకద్రవ్యాలు విపరీతంగా పనిచేస్తున్నాయని ప్రభుత్వాలు గుర్తించాలి. నిందితుల ప్రాణాలు తీసేస్తోనో, జైల్లో వేస్తోనే, లేదా వారే తీసుకుంటేనో ఈ సమస్యకు పరిష్కారం దక్కదు. విస్తరిస్తున్న మాదక ద్రవ్యాల రవాణాను సవాల్‌గా తీసుకోవాలి. కూకటివేళ్లతో సహా పెకలించాలి. దానికి నిరంతరమైన, నిర్దిష్టమైన కార్యాచరణతో ప్రభుత్వాలు నిచేయాలి. అవసరమైతే ఉభయ తెలుగు రాష్ట్రాలు కలిసి పనిచేయాలి. ఇటీవల కాలంలో రాష్ట్రంలోనూ, దేశంలోనూ గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల వినియోగం విపరీతంగా పెరిగిందనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. పన్నెండేళ్ల వయసు పిల్లలు మొదలుకొని యువకుల వరకూ ఎక్కువగా వినియోగిస్తున్నట్టు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. అందమైన భవిష్యత్తును నిర్మించుకోవాల్సిన విద్యార్థులు మత్తుకు బానిసలై జీవితాలను వ్యర్థం చేసుకుంటున్న ఉదంతాలు కోకొల్లలుగా ఉన్నాయి. మత్తు బానిసలను ఆ ఊబి నుంచి బయటకు తెచ్చే వైద్యానికే దేశంలో ఏటా రూ.15 వేల కోట్ల ఖర్చవుతుందని ఒక అంచనా. చికిత్సకు వెళ్లకుండానే కొందరు మత్తులనే కుప్పకూలి పోతున్నవారు దేశంలో 2003 – 2013 మధ్య పోలీసు తనిఖీల్లో రూ.40 వేల కోట్ల విలువైన 26 లక్షల కేజీల మాదకద్రవ్యాలు పట్టుబడితే– తరువాతి పదేళ్ల కాలంలో అంటే 2014 – 2025 మధ్య కాలంలో రూ.1.65 లక్షల కోట్ల విలువైన కోటి కిలోల మాదకద్రవ్యాలు దొరికాయి. విచ్చలవిడిగా పెరుగుతున్న మత్తు ద్రవ్యాల వినియోగానికి ఈ గణాంకాలు ఒక ఉదాహరణ. దొరికిన మాదకద్రవ్యాలే ఇంత పెద్దఎత్తున ఉంటే దేశమంతా విస్తరించి వినియోగమైనది ఎంత ఉంటుందో ఊహించవొచ్చు! మాదకద్రవ్య వినియోగం తొలుత సరదాగా మొదలై, ఉత్తేజం ఇస్తున్నట్టుగా అనిపించి, తరువాత మనిషి సర్వ శారీరక వ్యవస్థలనూ నిర్వీర్యం చేస్తుంది. మత్తుకు బానిసయ్యేలా మార్చేసి, విచక్షణను, వివేచనను చంపేస్తుంది. సామాజిక కట్టుబాట్లను, నాగరిక విలువలను కాలదన్ని, మనిషిని మృగంలా మార్చేస్తుంది. ఫలితంగా తీవ్రమైన నేరాలూ, దారుణాలు చోటు చేసుకుంటున్నాయి. మాదకద్రవ్యాల కారణంగా ఎన్నో కుటుంబాలు అస్తవ్యస్త మవుతున్నాయి. ముఖ్యంగా నైజీరియన్స్ వీసా గడువు ముగిసినా ఇక్కడే తిష్టవేసి మత్తు వ్యాపారం చేస్తున్నారు. వీరిని ముందుగా గుర్తించాలి. మత్తు పదార్థాల రవాణను అరికట్టేందుకు ఆపరేషన్ చేపట్టాల్సిందే. ఇందుకోసం పెద్ద ఎత్తున బలగాలను వినియోగించాలి. యువతను కాపాడుకోవడానికి ఎంత కఠినమైన చర్యలకైనా వెనకాడరాదు.

# ప్రతి ఉద్యోగికి నాణ్యతపై అవగాహన కలిగి ఉండాలి

## కార్పొరేట్ క్వాలిటీ జిఎం ఏ రవికుమార్

**మందమర్రి, ఫిబ్రవరి 24 అక్షర కలం ప్రతినిధి:**




సింగరేణిలో పనిచేస్తున్న అధికారుల నుంచి మొదలుకొని క్షేత్రస్థాయిలో పనిచేసే ప్రతి ఉద్యోగికి నాణ్యతపై అవగాహన అవసరమని కార్పొరేట్ క్వాలిటీ జిఎం ఏ రవికుమార్ తెలిపారు. బొగ్గు నాణ్యత వినియోగదారుల అవసరాల దృష్ట్యా సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి, రాబోయే సవాళ్లు ఏ విధంగా అధిగమించాలి తదితర పలు అంశాలపై మంగళవారం ఇల్లందు క్లబ్ లో మార్కెటింగ్, క్వాలిటీ ఉన్నత అధికారులకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సింగరేణి ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ డైరెక్టర్ కే వెంకటేశ్వర్లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరై, అధికారులకు పలు సూచనలు సలహాలు అందజేశారు. ఈ సమావేశానికి మందమర్రి, బెల్లంపల్లి ఏరియాలకు చెందిన క్వాలిటీ ఉన్నత అధికారులు హాజరు కాగా, వారికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేషన్ అండ్ మార్కెటింగ్ జిఎం టి శ్రీనివాస్, ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ, బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ కే విజయభాస్కర్ రెడ్డి, బెల్లంపల్లి రీజినల్ క్వాలిటీ జిఎం పి వీరభద్రరావు, రామగుండం రీజినల్ క్వాలిటీ జిఎం సుజోయ్ ముజేందర్, మందమర్రి, బెల్లంపల్లి ఏరియాల ఉన్నత అధికారులు హాజరయ్యారు.

# కోల్ ఇండియా లాగా పే అప్ గ్రేడేషన్ వర్తింపజేయాలి

**సి.ఎం.ఓ.ఏ.ఐ, అధ్యక్షులు ఎస్. రమేష్**



**మందమర్రి/ చెన్నూరు ఫిబ్రవరి 24 అక్షరకలం ప్రతినిధి:–**

మందమర్రి ఏరియా సి.ఎం.ఓ.ఏ.ఐ ,అధ్యక్షులు ఎస్. రమేష్, ఇతర సభ్యులు మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ ద్వారా సింగరేణి కంపెనీ కాలరీస్ సీ అండ్ ఎండి కి మంగళవారం వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా ఏరియా అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ.. సింగరేణి కాలరీస్ కంపెనీలోని అధికారులకు కోల్ ఇండియాలో లాగా పే అప్ గ్రేడేషన్ వర్తింపజేయాలన్నారు. అదే విధంగా పి ఆర్ పి 2022– 23, 2023– 24 చెల్లించాలని, ఫ్రీ కరెంట్, ఐఐటి /ఐఐఎం ఫీజు రియంబర్స్మెంట్ ప్రమోషన్లలో పారదర్శకత్వం ఉండాలని తెలియజేశారు. వినతి పత్రంలో తెలియజేసిన విషయాలు తొందరగా పరిష్కరించేలా చూడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీ.ఎం.ఓ.ఏ.ఐ వైస్ ప్రెసిడెంట్ ఎన్. వర్ధన్, జాయింట్ సెక్రటరీ రవి, ట్రెజరర్ సరిత, ఎస్.ఓ.టు.జి.ఎం, జి.ఎల్ ప్రసాద్, కేకే ఓ సి పి ప్రాజెక్ట్ ఆఫీసర్ మల్లయ్య, కిరణ్ కుమార్, భగవతి జా, మందమర్రి పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పూజ ల హరికృష్ణ

**అక్షర కలం సిద్దిపేట ఫిబ్రవరి 24:**



ఈ రోజు సిద్దిపేట మున్సిపాలిటీ పరిధిలోని ఒకటవ వార్డు లింగారెడ్డిపల్లిలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పూజల హరికృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సొంతింటి కలను నిజం చేయడం కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించేందుకు కృషి కొనసాగుతుందని తెలిపారు. ప్రజల సంక్షేమమే తమ ప్రధాన ధ్యేయమని, సిద్దిపేట అభివృద్ధి మరియు పేదల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తామని హామీ ఇచ్చారు. గృహ యజమానులకు శుభాకాంక్షలు తెలియజేసి, ప్రజల ఆశీస్సులతో మరింత సేవ చేసే సంకల్పంతో ముందుకు సాగుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు డీసీసీ మహిళ అధ్యక్షులు ముద్దం లక్ష్మి,ఒకటవ వార్డు ఇంచార్జ్ మేరుగు రాజు,రామంచ సర్పంచ్ ఎర్ర నవీన్,,ఏరాబోలు రాజిరెడ్డి,సద్ది చంద్రం, పిన్నింటి రాజిరెడ్డి, మెరుగు హరికృష్ణ,చెప్యాల రాజశేఖర్,మెరుగు నరసింహులు పాల్గొన్నారు.

# కెసిఆర్ సీఎం కావాలని ప్రజల ఆకాంక్ష

**బీరప్ప ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు**



**అక్షర కలం సిద్దిపేట ఫిబ్రవరి 24:**

చింత మడక గ్రామం లో జరిగిన బీరప్ప ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఉత్సవాల్లో భాగంగా బీరప్ప స్వామి ని దర్శించుకున్నారు.గ్రామంలో ఏర్పాటు చేసిన కథ లో పాల్గొని మాట్లాడారు. కెసిఆర్ మీ అందరిని అడిగనట్లు చెప్పారని, బీరప్ప ఉత్సవాలకు సహాయం కూడ అందించారన్నారు. కెసిఆర్ మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని ప్రజలందరూ కోరుకుంటున్నారని బీరప్ప స్వామి దయతో మీ అందరి ఆశీస్సులతో కెసిఆర్ మళ్ళీ ముఖ్యమంత్రి అవుతాడన్నారు. బీరప్ప ఉత్సవాలు అద్భుతంగా నిర్వహించారని గ్రామం ప్రజలు అందరు ఐక్యత తో ఉండాలని ఆకాంక్షించారు, నా వంతు సహాయం గా కూడా లక్ష రూపాయలు ఇచ్చానన్నారు.. స్వామి దయతో అన్నింటా శుభం జరగాలని కోరుకుంటున్న అన్నారు.



# వార్షిక పరీక్షల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు**

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 24:**

పదవ తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు తెలిపారు. మంగళవారం హైదరాబాద్ నుండి అదనపు డిజిపి మహేష్ భగవత్, అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పంచాయతీ, విద్య, వైద్య, పోలీస్, మున్సిపల్, విద్యుత్, రవాణా శాఖల అధికారులు, సంబంధిత అధికారులతో వార్షిక పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, వార్షిక పరీక్షల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ఫిబ్రవరి 25వ తేదీ నుండి మార్చి 16వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు, మార్చి 14 నుండి ఏప్రిల్ 16వ తేదీ వరకు పదవ తరగతి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పరీక్షల నిర్వహణలో భాగంగా ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను నియమించాలని, పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరీక్ష సమయంలో 163 బిఎన్ఎస్ఎస్ సెక్షన్ అమలు చేయడం జరుగుతుందని, పరీక్ష కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్ష సమయానికి అనుకూలంగా టిజిఎస్ ఆర్టిసి అధికారులు బస్సు సౌకర్యం కల్పించాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా అధికారులు పర్యవేక్షించాలని, ప్రతి పరీక్ష కేంద్రంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని, ప్రశ్నా, జవాబు పత్రాల సురక్షిత రవాణా కొరకు తపాలా శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్ష ప్రశ్న పత్రాలు తెరిచే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, ప్రశ్నపత్రాల రవాణాలో పోలీస్ అధికారుల సమన్వయంతో రక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్ష కేంద్రంలో సిబ్బంది, సిసి కెమెరాలు, త్రాగునీరు, మూత్రశాలలు, వెలుతురు సరిపడా ఉండేలా చూసుకోవాలని, ఫర్నిచర్ పరిశీలించుకోవాలని తెలిపారు. పరీక్ష కేంద్రంలోనికి మొబైల్ లను అనుమతించడం జరగదని తెలిపారు. క్లాక్ రూమ్, కంట్రోల్ రూమ్ నిర్వహణ సక్రమంగా చేపట్టాలని తెలిపారు. ప్రీ ఫైనల్ పరీక్షలు ముగిసిన తర్వాత ఉపాధ్యాయులు వార్షిక పరీక్షలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. అల్పాహారం పథకం క్రింద సెంట్రాలైజ్డ్ కిచెన్ ఏర్పాటు కొరకు 21 జిల్లాల నుండి భూ వివరాలు అందించడం జరిగిందని, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల పనుల పురోగతిపై సమీక్షించారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో భోజన శాలల పనులు త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అదనపు డిజిపి మాట్లాడుతూ, పరీక్ష కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్ ల వద్ద బందోబస్తు పకడ్బందీగా నిర్వహించాలని, పరీక్ష సమయంలో జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచాలని తెలిపారు. రాష్ట్ర సరిహద్దులలో గల పరీక్ష కేంద్రాల వద్ద ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలో పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ కొరకు జిల్లాలో 23 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రథమ సంవత్సరంలో జనరల్ 5 వేల 372 మంది, ఒకేషనల్ 888 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరంలో జనరల్ 5 వేల 227 మంది, ఒకేషనల్ 830 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. పదవ తరగతి పరీక్షల కొరకు జిల్లాలో 48 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 9 వేల 703 మంది రెగ్యులర్, 45 మంది ఒక్కసారి అనుత్తీర్ణులైన విద్యార్థులు పరీక్ష రాయనున్నారని తెలిపారు. పరీక్షల సమయంలో విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని, విద్యార్థినీ, విద్యార్థులు పరీక్ష నిబంధనలను పాటించేలా అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో వార్షిక పరీక్షలు విజయవంతంగా నిర్వహించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి అంజయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి, ఎస్ యాదయ్య, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడల్లో సిద్దిపేట పోలీసుల సత్తా

**విజేతలను అభినందించిన పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్**

**అక్షర కలం సిద్దిపేట ఫిబ్రవరి 24:**


నాల్గవ తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడలు మరియు స్పోర్ట్స్ మీట్ – 2026లో అద్భుత ప్రతిభ కనబరిచిన సిద్దిపేట జిల్లా పోలీస్ అధికారులను , సిబ్బందిని పోలీస్ కమిషనర్ రష్మీ



పెరుమాళ్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ క్రీడల్లో సిద్దిపేట పోలీస్ యూనిట్ నుండి మొత్తం 09 మంది పోలీస్ సిబ్బంది వివిధ విభాగాల్లో పోటీపడి, తమ ప్రతిభతో జిల్లాకు కీర్తి ప్రతిష్టలు తీసుకువచ్చారు. మొత్తం 12 పతకాలను సాధించి సిద్దిపేట పోలీస్ శాఖ సత్తాను రాష్ట్ర స్థాయిలో చాటారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

ఆట



# పాకిస్తాన్ మాయలో పడి నవ్వులపాలయ్యాం


టీ20 ప్రపంచకప్ 2026 నుంచి బంగ్లాదేశ్ తప్పుకోవడంపై ఆ దేశ క్రికెట్ వర్గాల్లో తీవ్ర చర్చ నడుస్తోంది. పాకిస్థాన్ క్రికెట్ బోర్డ్ మాటలు నమ్మి బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు చారిత్రాత్మక తప్పిదం చేసిందని సీనియర్ క్రికెటర్లు అంటున్నారు. దాని వల్ల జట్టు 2026 టీ20 ప్రపంచకప్ ఆడే అవకాశాన్ని చేజార్చుకుందని బీసీబీ మాజీ జనరల్ సెక్రటరీ సయ్యద్ అస్రాఫుల్ హక్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పీసీబీ ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ వేసిన పన్నాగంలో బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు చీఫ్ అమీనుల్ ఇస్లామ్ చిక్కుకున్నారని సయ్యద్ అస్రాఫుల్ హక్ ఆరోపించారు. "పీసీబీ ఛైర్మన్ నఖ్వీ మాయమాటలకు మా బోర్డు చీఫ్ అమీనుల్ ప్రభావితమయ్యారు. అమీనుల్ అమాయకత్వం వల్ల ఈ నిర్ణయం తీసుకున్నారు, కానీ ఫలితంగా మనం ప్రపంచకప్‌కు దూరమయ్యాం" అని సయ్యద్ విమర్శించారు. గతంలో జగన్మోహన్ దాల్మియా హయాంలో బంగ్లాదేశ్ క్రికెట్‌కు భారత్ నుంచి ఎంతో గౌరవం, మద్దతు లభించేవని ఆయన గుర్తు చేశారు. భారత క్రికెట్ బోర్డుతో సత్సంబంధాలు అవసరమని, కానీ ప్రస్తుత ప్రభుత్వ నిర్ణయాలు భారత్‌కు వ్యతిరేకంగా ఉండటం వల్ల మనం నవ్వులపాలయ్యామని ఆవేదన వ్యక్తం చేశారు. భారత్‌లో భద్రతా సమస్యలు ఉన్నాయన్న సాకుతో మ్యాచులను శ్రీలంకకు మార్చాలని కోరడం సరైన కారణం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. భారత్ వేదికగా జరుగుతున్న టీ20 ప్రపంచకప్‌లో తమ జట్టుకు భద్రతా పరమైన ముప్పు ఉందని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు ఆందోళన వ్యక్తం చేసింది. తమ మ్యాచులను తటస్థ వేదిక అయిన శ్రీలంకలో నిర్వహించాలని ఐసీసీని కోరింది. అయితే, భారత్‌లో భద్రతా ప్రమాణాలు అత్యున్నతంగా ఉన్నాయని గుర్తించిన ఐసీసీ, బంగ్లాదేశ్ కోరికను తిరస్కరించింది. దీంతో బంగ్లాదేశ్ ఈ మెగా టోర్నీ నుంచి వైదొలగాలని నిర్ణయించుకుంది. బంగ్లాదేశ్ తప్పుకోవడంతో ఆ జట్టు స్థానాన్ని ఐసీసీ స్కాట్లాండ్‌కు కేటాయించింది.

# ఇకపైనే టీమ్ ఇండియాకు సిసలైన పోటీ

టీ20 ప్రపంచ కప్‌లో అసలైన పోరుకు రంగం సిద్ధమైంది. 20 జట్లతో ప్రారంభమైన టోర్నమెంట్?లో 8 టీమ్స్? మిగిలాయి. ఈ ఎనిమిది జట్ల మధ్య శనివారం నుంచి సూపర్ 8 పోరు షురూ కానుంది. గ్రూప్? దశలో భారత్ ఓటమి లేకుండా నాలుగు మ్యాచ్?ల్లోనూ నెగ్గి తదుపరి దశకు రెడీ అవుతోంది. అయితే ఈ టోర్నీలో భారత్ ఇప్పటిదాకా పాకిస్థాన్ మినహా బలమైన జట్టును ఢీ కొట్టలేదు. కానీ, ఇకపైనే టీమ్‌ఇండియాకు సిసలైన పోటీ ఉండనుంది. సూపర్ 8లో వెస్టిండీస్, సౌతాఫ్రికా లాంటి పటిష్ఠమైన జట్లను ఢీ కొట్టాల్సి ఉంది. మొత్తం ఎనిమిది జట్లను రెండు గ్రూపులుగా విభజించి సూపర్ 8 మ్యాచ్?లు నిర్వహిస్తున్నారు. ఇందులో భారత్, సౌతాఫ్రికా, వెస్టిండీస్, జింబాబ్వే ఒక గ్రూప్?లో ఉండగా, శ్రీలంక, న్యూజిలాండ్, పాకిస్థాన్, ఇంగ్లాండ్ ఇంకో గ్రూపులో ఉన్నాయి. ఇందులో ఒక్కో గ్రూప్?లోని జట్టు మిగిలిన మూడు జట్లతో ఒక్కో మ్యాచ్ (మొత్తం 3 మ్యాచ్?లు) ఆడుతుంది. అలా మ్యాచ్?లు ముగిసేసరికి రెండు గ్రూపుల్లోని టాప్ 2 జట్లు సెమీఫైనల్?కు అర్హత సాధిస్తాయి. అక్కడ నెగ్గిన జట్లు ఫైనల్?కు చేరుకుంటాయి. ఫిబ్రవరి 22 ఆదివారం భారత్ సూపర్ 8లో తొలి మ్యాచ్ ఆడనుంది. ఇందులో సౌతాఫ్రికాను ఎదుర్కోనుంది. ఈ మ్యాచ్?కు అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికకానుంది. సాయంత్రం 7 గంటలకు మ్యాచ్? మొదలవుతుంది. ఆ తర్వాత ఫిబ్రవరి 26 గురువారం చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియం వేదికగా జింబాబ్వేతో భారత్ రెండో మ్యాచ్ ఆడనుంది. దీని తర్వాత మార్చి 1 ఆదివారం వెస్టిండీస్‌తో చివరి మ్యాచ్ ఆడాల్సి ఉంది. ఈ పోరుకు కోల్‌కతా ఈడెన్ గార్డెన్స్? ఆతిథ్యం ఇవ్వనుంది. అయితే ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడకుండా సెమీస్?కు దూసుకెళ్లాలంటే భారత్ మూడు మ్యాచ్?ల్లోనూ నెగ్గాలి. అప్పుడు ఎలాంటి సమీకరణాలు లెక్కలేసుకోకుండా నేరుగా సెమీస్?కు వెళ్లొచ్చు. ఇక ఒక మ్యాచ్?లో ఓడిపోయి, రెండింట్లో విజయం సాధించినా అవకాశం ఉంటుంది. అప్పుడు, ఇతర జట్ల ఫలితాలు అలాగే రన్?రేట్ కీలకం అవుతుంది. రేస్?లో ఉన్న జట్లతో పాయింట్లు సమానంగా ఉంటే, మెరుగైన రన్?రేట్ కలిగిన టీమ్ ముందడుకు వేస్తుంది. అందుకే ఓటమి అంతరం ఎక్కువగా ఉండకుండా చూసుకోవడమూ ముఖ్యమే! ఒకవేళ రెండు మ్యాచ్?ల్లో ఓడిపోయి ఒకదాంట్లో నెగ్గినట్లైతే దాదాపు సెమీస్?కు దారులు మూసుకుపోతాయి. అందుకే రెండు మ్యాచ్?ల్లో విజయం తప్పనిసరి! నెట్? రన్?రేట్ మెరుగుపర్చుకుంటూ కనీసం రెండింట్లో గెలిస్తే సూర్య సేన సెమీఫైనల్?కు అర్హత సాధిస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. సూపర్ 8 గ్రూప్ 1లో ఉన్న జింబాబ్వే, సౌతాఫ్రికా, వెస్టిండీస్, భారత్ మధ్య ఓ ఆసక్తికర అశం ఉంది. అదేంటంటే? ఈ నాలుగు జట్లు కూడా గ్రూప్ దశలో ఒక్క మ్యాచ్?లోనూ ఓడిపోకుండా ఇక్కడి దాకా వచ్చాయి. సౌతాఫ్రికా, వెస్టిండీస్, భారత్ మూడు జట్లు నాలుగేసి విజయాలు సాధిస్తే, జింబాబ్వే మూడింట నెగ్గింది. ఒక మ్యాచ్ రద్దైంది. అందుకే సూపర్ 8లో భారత్?కు ప్రత్యర్థుల నుంచి గట్టి పోటీ ఉండనుంది. అలాగే ఈ కీలకమైన దశకు ముందు టీమ్‌ఇండియా బౌలర్ మహ్మద్ సిరాజ్ గాయపడడం ఆందోళన కలిగిస్తుంది. తొలి మ్యాచ్?కు రేపటిదాకా సమయం ఉంది కాబట్టి అప్పటిలోగా అతడు కోలుకోవాలని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు.




అక్షరకలం
తెలుగు దినపత్రిక




# రూమర్లపై కౌంటర్ ఇచ్చిన మీనా

తనపై వస్తున్న అనవసర రూమర్లకు ఈసారి గట్టిగానే కౌంటర్ ఇచ్చారు సీనియర్ హీరోయిన్ మీనా. చాలా కాలం పాటు దక్షిణ భారత సినీ పరిశ్రమలో అగ్ర కథానాయికగా వెలుగొందిన మీనా, తాజాగా సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్న తప్పుడు కథనాలపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఎప్పుడూ వివాదాలకు దూరంగా ఉండే మీనా, ఈసారి మాత్రం తన సహనాన్ని పరీక్షిస్తున్నారని స్పష్టంగా చెప్పుకొచ్చారు. చైల్డ్ ఆర్టిస్ట్‌గా కెరీర్ ప్రారంభించి, ఆపై హీరోయిన్‌గా స్టార్ స్టేటస్ అందుకున్న మీనా. సీతారామయ్య గారి మనవరాలు, చంటి, అబ్బాయిగారు, అల్లరి అల్లుడు, ముత్తు వంటి చిత్రాలతో ప్రేక్షకుల మనసుల్లో శాశ్వత స్థానం సంపాదించారు. ఇప్పటికీ క్యారెక్టర్ రోల్స్, కీలక పాత్రలతో తన సెకండ్ ఇన్నింగ్స్‌ను విజయవంతంగా కొనసాగిస్తున్నారు. అయితే ఇటీవల మీనా రెండో పెళ్లి చేసుకోబోతున్నారంటూ వస్తున్న కథనాలు ఆమెను తీవ్రంగా కలచివేశాయట. వ్యక్తిగత జీవితంలో ఇప్పటికే పెద్ద విషాదాన్ని ఎదుర్కొన్న మీనా, మళ్లీ ఇలాంటి అసత్య ప్రచారాలు తనను మానసికంగా బాధిస్తున్నాయని తెలిపారు. "నిజం ఏంటో తెలుసుకోకుండా, మీ ఇష్టం వచ్చినట్లు కథలు అల్లడం ఎంతవరకు కరెక్ట్ ?" అంటూ ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను ఒక ఒంటరి మహిళనని, అంతేకాదు ఒక కుమార్తె తల్లినని గుర్తుచేశారు. ఈ వార్తలు తన కూతురు చూసినప్పుడు ఆమె మనసుపై ఎలాంటి ప్రభావం పడుతుందో ఆలోచించాలంటూ మీడియా, సోషల్ మీడియాను కోరారు. ఇలాంటి రూమర్లకు స్పందించి తన సమయం, ఆరోగ్యం, ఎనర్జీని వృథా చేసుకోవాలని తనకు లేదని, పాజిటివ్‌గా జీవించడమే తన లక్ష్యమని మీనా స్పష్టం చేశారు. "కర్మ అనేది ఉంటుంది అని అది ఎవరినీ వదిలిపెట్టదు" అనే ఆమె మాటలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. మొత్తానికి ఎప్పుడూ సైలెంట్‌గా ఉండే మీనా ఇలా ఫైర్ అవ్వటం చూసి అభిమానులు ఆశ్చర్యపోతున్నారు. ఇకనైనా ఇలాంటి తప్పుడు ప్రచారాలు ఆగిపోవాలని ఆమె స్పష్టమైన హెచ్చరిక ఇచ్చినట్టే భావించాలి.



# కోటి రూపాయలు పారితోషికం అందుకుంటుంది

'ధమాకా' తర్వాత హీరోయిన్ గా శ్రీలీల ఖాతాలో ఒక్క హిట్టు కూడా పడలేదు. బాలకృష్ణ–అనిల్ రావిపూడి కాంబినేషన్లో వచ్చిన 'భగవంత్ కేసరి' హిట్ అయినా.. అందులో శ్రీలీల హీరోయిన్ కాదు. అయినప్పటికీ దాని సక్సెస్ క్రెడిట్ శ్రీలీల ఖాతాలో పడలేదు.'స్కంద' 'ఆదికేశవ' 'ఎక్స్ట్రా ఆర్డియనరీ మెన్' 'గుంటూరు కారం' 'రాబిన్ హుడ్' 'జూనియర్' 'మాస్ జాతర' 'పరాశక్తి' ఇలా అన్నీ డిజాస్టర్లే. వేరే హీరోయిన్ ట్రాక్ రికార్డు ఇలా ఉంటే.. ఈపాటికి దుకాణం సర్దేసేది. కానీ శ్రీలీల ఆ విషయంలో లక్కీ అనే చెప్పాలి. ఇన్ని డిజాస్టర్లు పడినప్పటికీ.. ఆమె డిమాండ్ ఏమీ తగ్గలేదు. ఇప్పటికీ ఆమె కోటి రూపాయలు పారితోషికం అందుకుంటుంది. ప్రస్తుతం ఆమె హిందీలో 2 సినిమాల్లో నటిస్తుంది. అవి రెండూ క్రేజీ ప్రాజెక్టులే. మరోవైపు తమిళంలో క్రేజీ ఆఫర్లు అందుకుంటుంది. ధనుష్ 50వ సినిమాలో సాయి పల్లవితో పాటు మరో హీరోయిన్ గా నటిస్తుంది. అలాగే అజిత్ హీరోగా అధిక్ రవిచంద్రన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమాలో కూడా హీరోయిన్ గా నటిస్తుంది. మరోవైపు పవన్ కళ్యాణ్ కి జోడీగా 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమాలో నటించింది. హరీష్ శంకర్ దర్శకత్వం వహించిన సినిమా అది. మార్చి 26న రిలీజ్ అవుతుంది. ఈ సినిమాకి సంబంధించి శ్రీలీల తన పాత్రకి డబ్బింగ్ చెప్పడం కూడా పూర్తయ్యింది. ఈ ఒక్క సినిమా హిట్ అయితే.. శ్రీలీల ఫ్లాప్స్ నుండి బయటపడినట్టే. దర్శకుడు హరీష్ శంకర్ కి కూడా ఫ్లాప్స్ లో ఉన్న హీరోయిన్స్ ని బయటపడేసిన ట్రాక్ రికార్డ్ ఉంది. సో శ్రీలీలకి గుడ్ టైమ్ స్టార్ట్ అయినట్టే...!

# భార్యపై ప్రేమను చాటుకున్న నిక్ జోనస్

తన భార్య, గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా సంస్కృతిని గౌరవిస్తూ ఆయన చేసిన ఈ పని ఇప్పుడు నెటిజన్ల మనసు గెలుచుకుంటోంది. పురుషులు కూడా ఇలా చేయవచ్చా? అని అందరూ ఆశ్చర్యపోయేలా చేసిన ఆ విశేషాలేంటో చూద్దాం.. ఆయన ఒక గ్లోబల్ మ్యూజిక్ ఐకాన్. ఆమె ప్రపంచం మెచ్చిన భారతీయ నటి. వీరిద్దరి జోడీ అంటేనే ఒక సెలబ్రేషన్. తాజాగా ఆ పాప్ సింగర్ తన భార్య నటిస్తున్న 'ద బ్లఫ్' సినిమాలోని 'బ్లడీ మేరీ' పాత్రకు గుర్తుగా ఒక కాక్టెయిల్ తయారు చేస్తున్న వీడియోను షేర్ చేశారు. అయితే, అందరి దృష్టి ఆ కాక్టెయిల్ మీద కంటే ఆయన మణికట్టుపై ఉన్న ఒక నల్లపూసల గొలుసు మీదకు వెళ్లింది. హిందూ సంప్రదాయంలో కేవలం మహిళలు మాత్రమే ధరించే మంగళసూత్రాన్ని ఆయన బ్రాస్‌లెట్ రూపంలో ధరించడం ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఆ పాప్ స్టార్ మరెవరో కాదు.. నిక్ జోనస్. సాధారణంగా మంగళసూత్రం అంటే వివాహితలకు చిహ్నం.






# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు పెన్నులు పంపిణీ.

**సీతానగరం గ్రామ ఉప సర్పంచ్ వరికుప్పల ఎల్లయ్య**




**మునగాల : ఫిబ్రవరి 24 (అక్షర కలం)**

విద్యార్థులు ఉన్నత విద్యనభ్యసించి మంచి స్థాయికి చేరుకోవాలని సీతానగరం గ్రామ ఉపసర్పంచ్ వరికుప్పల ఎల్లయ్య సూచించారు. మంగళవారం సీతానగరం గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 1తరగతి నుండి 5వ తరగతి విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్లు , పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి విద్యార్థి పేదరికాన్ని అధిగమించి విద్యలో రాణించినప్పుడే భవిష్యత్ ఉజ్వలమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్, పాఠశాల క్లాస్ టీచర్ వెంకటేశ్వర్లు గ్రామ పంచాయతి కార్యదర్శి నవిత మూడో వార్డు మెంబర్ పుల్లూరు ఉపేందర్ , సీనియర్ జర్నలిస్ట్ పడిశాల నాగరాజు , పడిశాల ఉదయ్ విద్యార్థిని ,విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాహితీ దశాబ్ది ఉత్సవాలు: ఎన్జీ కళాశాల విద్యార్థినికి ప్రతిష్టాత్మక విజయం




**అక్షర కలం నల్లగొండ**

తెలంగాణ సాహితీ దశాబ్ది సాహితోత్సవాల సందర్భంగా, ఏ.వి కళాశాల హైదరాబాద్, తెలుగు సాహితీ సంయుక్త నిర్వహణ ఆధ్వర్యంలో "డ్రగ్ రహిత సమాజం -- సుస్థిర భవిష్యత్" అనే అంశంపై నిర్వహించిన వ్యాస రచన పోటీలలో నాగార్జున కళాశాల (అటానమస్) నల్గొండ, చెందిన బి.ఎ. ప్రథమ సంవత్సరం విద్యార్థిని పెరుమాళ్ళ నిశ్చల జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి సాధించి కళాశాలకు కీర్తి తీసుకువచ్చింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. సముద్రాల ఉపేందర్ గారు విద్యార్థినిని అభినందిస్తూ, ఇటువంటి సాహిత్య మరియు సామాజిక చైతన్య కార్యక్రమాలలో విద్యార్థులు మరింత చురుకుగా పాల్గొని భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కళాశాల తరఫున ఎల్లప్పుడూ పూర్తి ప్రోత్సాహం అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా. వెల్దండి శ్రీధర్, డా.మునిస్వామి,డా బట్టు కిరీటం,డా మల్లేశం,నర్సింగ్ కోటయ్య, హబీబ్ , జాజుల దినేష్, కె .నాగరాజు, డా అంకూస్,హస్రత్ బేగం, టంగుటూరి సైదులు, గోవర్ధన గిరి, ప్రభాకర్ తదితరులు పాల్గొని విద్యార్థినిని అభినందించారు.

# తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్సెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి:

**విద్యార్థి జనసమితి రాష్ట్ర అధ్యక్షుడు మాసంపల్లి అరుణ్ :**

**హైదరాబాద్ : ఫిబ్రవరి 24,( అక్షర కలం న్యూస్ ):**

తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష పార్టీలు, వివిధ విద్యార్థి సంఘాలు, మేధావులు, బీసీ--ఎస్సీ--ఎస్టీ సంఘాల ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో విద్యార్థి జన సమితి రాష్ట్ర అధ్యక్షులు మాసంపల్లి అరుణ గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్రంలో వేలాది మంది పేద మరియు మధ్యతరగతి విద్యార్థులు ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిల కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజు రీయంబర్స్మెంట్ అనేది సంక్షేమం మాత్రమే కాదు, అది రాజ్యాంగబద్ధమైన విద్యా హక్కుకు సంబంధించిన అంశమని స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే పెండింగ్ బకాయిలను పూర్తిగా విడుదల చేయాలని, భవిష్యత్తులో ఇలాంటి ఆలస్యాలు జరగకుండా స్పష్టమైన చెల్లింపు షెడ్యూల్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. బకాయిల కారణంగా విద్యార్థుల సర్టిఫికేట్లు, మార్క్ మెమోలు నిలిపివేయడం అన్యాయమని పేర్కొన్నారు.




# న్యాయం చేయాలంటూ జాతీయ రహదారిపై ఆందోళన

**అక్షర కలం : చిట్యాల**

ప్రమాదానికి గురైన మహిళకు నష్టపరిహారం కోరుతూ చిట్యాల పట్టణంలో స్థానిక పోలీస్ స్టేషన్ ఎదుట జాతీయ రహదారిపై గ్రామస్తులు ఆందోళనకు దిగారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం చిట్యాల ఒకటో వార్డు శివనేనిగూడెం కు చెందిన రుద్రవరం పిచ్చమ్మ (60)






రెండు రోజుల కింద ఓ ద్విచక్ర వాహనం ఢీకొని తీవ్రంగా అయ్యాయి. గాయపడింది. గత రెండు రోజులుగా పోలీస్ స్టేషన్ చుట్టూ తిరుగుతున్న పట్టించుకోక పోవటం తో గ్రామస్తులు హైదరాబాద్--విజయవాడ జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించి ఆందోళనకు దిగారు. గ్రామానికి చెందిన మహిళను ఇటీవల వేగంగా వచ్చిన బైకు ఢీకొనడంతో ఆమెకు తీవ్ర గాయాలు వెంటనే స్థానికులు ఆసుపత్రికి తరలించినప్పటికీ, పరిస్థితి విషమంగా ఉన్నట్లు ప్రాథమిక సమాచారం. ప్రమాదానికి కారణమైన వాహనదారుడిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు బాధితురాలికి తక్షణ న్యాయం చేయాలంటూ గ్రామస్తులు డిమాండ్ చేస్తూ మంగళవారం రోజున ఆందోళనకు దిగారు. దీంతో హైదరాబాద్--విజయవాడ మార్గంలో ట్రాఫిక్ పూర్తిగా స్తంభించింది. వాహనాలు భారీగా నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఆందోళనకారులతో చర్చలు జరిపారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో కొంతసేపటి తర్వాత ఆందోళన విరమించారు. పరిస్థితి ప్రస్తుతం అదుపులో ఉన్నప్పటికీ, గ్రామంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని, వేగ నియంత్రణకు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు వినియోగించుకోవాలి : మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

**విద్యుత్ తో నడిచే ట్రాక్టర్లు, ఆధునిక పరికరాలను ప్రారంభించిన చైర్మన్**



**అక్షర కలం : చిట్యాల**

శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆధునిక పరికరాలను వ్యవసాయంలో వినియోగించాలని తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. నల్గొండ జిల్లా చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలోని వ్యవసాయ క్షేత్రంలో పూర్తిగా విద్యుత్ తో (చార్జింగ్ ద్వారా) నడిచే ట్రాక్టర్ మరియు ఆధునిక వ్యవసాయ ట్రాక్టర్ పరికరాలను మంగళవారం రోజున ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యుత్‌తో నడిచే ట్రాక్టర్లు మరియు ఆధునిక పరికరాల వినియోగం ద్వారా ఇంధన వ్యయం తగ్గడంతో పాటు నిర్వహణ ఖర్చులు కూడా గణనీయంగా తగ్గుతాయని పేర్కొన్నారు. దీంతో రైతుల ఆదాయం పెరిగే అవకాశం ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా కూడా విద్యుత్ వాహనాల వినియోగం ఎంతో మేలు చేస్తుందని, భవిష్యత్‌లో వ్యవసాయం మరింత సాంకేతికత ఆధారంగా ముందుకు సాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీ సాగర్ల భాను శ్రీ భిక్షం, ఉప సర్పంచ్ ఉయ్యాల నరేష్, మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి, వార్డు సభ్యులు పాకాల దినేష్, మర్రి పూలమ్మ శంకర్, యాదవ సంఘం అధ్యక్షులు బొడ్డు శ్రీను, కురుపటి లింగయ్య, అంతటి వెంకన్న, నకిరేకంటి వెంకన్న, అయుతరాజు శేషయ్య మరియు వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ పార్టీ వలిగొండ మండల అధ్యక్షులు మైసోళ్ళ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో సమావేశం

**వలిగొండ: అక్షర కలం**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో శివసాయి ఫంక్షన్ హాల్ లో వలిగొండ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మైసోళ్ళ ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన వలిగొండ మండల యువజన కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంగ ప్రవీణ్, భువనగిరి అసెంబ్లీ అధ్యక్షులు వాసుదేవ్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని వరుణ్, తదితరులు సమావేశానికి హాజరైనారు. అనంతరం యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మైసోళ్ళ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా పాలన ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల




ద్వారా రాష్ట్ర ప్రజలకు లబ్ది చేకుతుందని అదేవిధంగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో భువనగిరి నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పథకాల ద్వారా భువనగిరి నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని అయిన అన్నారు. రానున్న రోజులలో వలిగొండ మండల పరిధిలోని ప్రతి గ్రామంలో యువజన కాంగ్రెస్ పార్టీ కమిటీలు ఏర్పాటు చేస్తామని అదేవిధంగా రానున్న రోజులలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి ఎంపిటిసి, జడ్పీటీసీ ఎన్నికలలో అత్యధిక స్థానాలను కైవసం చేసుకోవడాని తమ వంతు బాధ్యతగా కృషి చేస్తామని అయన అన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్రీశైలం, దేవేందర్ అసెంబ్లీ యూత్ ఉపాధ్యక్షులు బాలు, ప్రధాన కార్యదర్శులు నవీన్, ఉదయ్, గణేష్ మండల యూత్ ఉపాధ్యక్షులు మహిపాల్, ప్రధాన కార్యదర్శి సాయి, మధు, శ్రీకాంత్, అరుణ్, వినయ్, బాలు, మురళి, వంశీ, విన్ను, బాలు, రవి, నవీన్, యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఐపీఎస్ సునీల్ నాయక్ పై రాజకీయ కక్షసాధింపు ఆపాలి: కే. బాబురామ్ నాయక్

**అక్షరకలం దేవరకొండ**



నిజాయితీ గల ఐపీఎస్ అధికారి సునీల్ నాయక్ పై జరుగుతున్న రాజకీయ వేధింపులను రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీస్ సొసైటీ జాతీయ అధ్యక్షుడు కేతవత్ బాబురామ్ నాయక్ తీవ్రంగా ఖండించారు. ఏపీ పోలీసులు ఎటువంటి వారెంట్ లేకుండా ఆయనను అరెస్ట్ చేసే ప్రయత్నాన్ని పాట్నా కోర్టు తిరస్కరించడం పోలీసుల అత్యుత్సాహాన్ని ఎండగట్టిందన్నారు. ప్రభుత్వం మారిన వెంటనే వ్యక్తిగత కక్షలతో అధికారులను టార్గెట్ చేయడం అప్రజాస్వామికమని, బంజారా సమాజం అంతా సునీల్ నాయక్ కి అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. న్యాయవ్యవస్థపై తమకు పూర్తి నమ్మకం ఉందని, అధికారులు రాజ్యాంగబద్ధంగా వ్యవహరించాలని బాబురామ్ నాయక్ డిమాండ్ చేశారు.

# టూరిజం మాస్టర్ ప్లాన్ పై సమీక్ష సమావేశం



**యాదాద్రి భువనగిరి అక్షర కలం**

యాదాద్రి భువనగిరి జిల్లా టూరిజం మాస్టర్ ప్లాన్ తయారీలో భాగంగా మంగళవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ లో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా భాస్కర్ రావు మాట్లాడుతూ టూరిజం మాస్టర్ ప్లాన్ రూపకల్పనలో రెండు రోజులలో ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. రాచకొండ , భువనగిరి ఫోర్ట్, మహదేవ్ పూర్, యాదాద్రి టెంపుల్, కొలనుపాక, మత్స్యగిరి టెంపుల్ , ఇంకా ముఖ్యమైన ప్రదేశాలను గుర్తించి ప్రణాళికలు రూపొందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇట్టి ప్రణాళికలు వీ/ం ఎశీఖుత్ం ంశీశ్రీబ్‌ఉశీఅ్రాజ్ క్ౌ. వారు రూపొందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టూరిజం అధికారి ధనంజనేయులు, అసిస్టెంట్ డైరెక్టర్ ఓంప్రకాష్, టూరిజం రామమూర్తి, పోచంపల్లి, యాదగిరిగుట్ట, భువనగిరి మున్సిపల్ కమిషనర్ లు పాల్గొన్నారు.

# రైల్వే మార్గం కోసం స్థల పరిశీలన

**అక్షర కలం బీబీనగర్**

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీ నగర్ మండల కేంద్రం నుండి నల్గొండ నడికుడి రైలు



మార్గంలో రెండవ లైన్ కొరకు భూ సేకరణ లో భాగంగా భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి మంగళవారం స్థలం పరిశీలించారు. పగిడిపల్లి, బొమ్మాయిపల్లి, ఆనాజిపురం, నందనం, నాగిరెడ్డి పల్లి మరియు బొల్లేపల్లి గ్రామాలకు సంబంధించిన రైతుల భూములను క్షేత్ర స్థాయిలో పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఆర్డీఓ వెంట భువనగిరి తహసిల్దార్ అంజిరెడ్డి, బీబీనగర్ తహసిల్దార్ పాల్గొన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# పదో తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్**
**మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 వరకు పరీక్షలు**
**5 నిమిషాల గ్రేస్ టైమ్ మాత్రమే అనుమతి**
**జిల్లాలో 109 కేంద్రాలు, 19,835 మంది విద్యార్థులు**

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం



మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు నిర్వహించే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ అన్నారు. పదవ తరగతి పరీక్షల ఏర్పాట్ల విషయమై మంగళవారం తన చాంబర్లో నిర్వహించిన జిల్లా అధికారుల సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలను మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు నిర్వహించడం జరుగుతుందని, ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్షలు ఉంటాయని తెలిపారు. ఇందుకుగాను ఆయా శాఖల అధికారులు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ సంవత్సరం 10వ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ప్రభుత్వం 5 నిమిషాల సడలింపును ఇచ్చిందని, తర్వాత పరీక్షకు హాజరయ్యే వారిని ఎట్టి పరిస్థితులలో అనుమతించరని తెలిపారు. జిల్లాలో పదవ తరగతి పరీక్షలకు 109 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలో రెగ్యులర్, ప్రయివేట్ విద్యార్థులు మొత్తం కలుపుకొని 19835 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు ఆయన వెల్లడించారు. పరీక్షల సందర్భంగా ఏలాంటి ఇబ్బందులు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, ప్రధాన ద్వారం వద్ద తనిఖీకి మనుషులను ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రంలోకి ఎలాంటి సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వాచ్ లు, ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించడం జరగదని, అందువల్ల పరీక్ష కేంద్రం వద్ద క్లాక్ రూమ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పరీక్షలు నిర్వహించే రోజున పరీక్ష కేంద్రం పరిధిలో 163 బి ఎన్ ఎస్ ఎస్ విధించాలని, ఫ్లయింగ్ స్క్వాడ్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఆర్టీసీ అధికారులు పరీక్షలను దృష్టిలో ఉంచుకుని అవసరమైన బస్సులు నిర్వహించాలని, విద్యుత్ అధికారులు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద పంచాయతీ అధికారి శానిటేషన్ చూడాలని, మిషన్ భగీరథ అధికారులు తాగునీరు ఏర్పాటు చేయాలని, వైద్య ఆరోగ్యశాఖ ప్రథమ చికిత్స సౌకర్యాలతో ఏఎన్ఎం లను ఏర్పాటు చేయాలని, పరీక్షలు జరిగే రోజున చుట్టుపక్కల ఉండే జిరాక్స్ కేంద్రాలు అన్ని మూసివేయాలని, పరీక్షలు జరిగే రోజున మధ్యాహ్నం 1 గంట వరకు జిరాక్స్ కేంద్రాలను తెరవవద్దని ఆయన కోరారు. ఆయా శాఖల అధికారులు పరీక్ష కేంద్రాలను ముందే సందర్శించి అవసరమైన ఏర్పాట్లను చేసుకోవాలని సూచించారు. స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్, నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, సంబంధిత శాఖల అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# అక్రమంగా బర్రెలు తరలిస్తున్న డీసీఎం పట్టివేత: ఇద్దరిపై కేసు నమోదు




అక్షరకలం దేవరకొండ

నిబంధనలకు విరుద్ధంగా క్రూరంగా బర్రెలను తరలిస్తున్న ఒక డీసీఎం వాహనాన్ని కొండమల్లేపల్లి పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై అజ్మీర రమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం ఉదయం కొండమల్లేపల్లి మీదుగా హైదరాబాద్‌కు సుమారు 20 బర్రెలను ఒకే డీసీఎంలో కుక్కి తరలిస్తున్నారు.వాటిని తాళ్లతో బలంగా కట్టివేసి, కనీసం ఆహారం, నీరు లేకుండా క్రూరంగా రవాణా చేస్తుండగా పోలీసులు తనిఖీల్లో పట్టుకున్నారు. మూగజీవాలను హింసిస్తూ అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమేష్ తెలిపారు.

# హౌసింగ్ బోర్డ్ కాలనీలో నాగుపాము కలకలం

మిర్యాలగూడ ఫిబ్రవరి 24 అక్షర కలం

మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ విద్యా నగర్ లో 17వ వార్డులో నివాసం







ఉంటున్న పానుగోత్ సైదా నాయక్ ఇంట్లో ప్రమాదకరమైన నాగుపాము కనిపించింది. విషయం తెలుసుకున్న వార్డు మాజీ కౌన్సిలర్ లావూరి రవి నాయక్ వెంటనే స్థానిక కౌన్సిలర్ నూకల కవిత వేణుగోపాల్ రెడ్డి కి సమాచారం అందించారు. వార్డు ప్రజల భద్రత దృష్ట్యా కౌన్సిలర్ వెంటనే స్పందించి స్నేక్ క్యాచర్ను పిలిపించి పామును సురక్షితంగా పట్టించారు. సకాలంలో స్పందించి ప్రమాదాన్ని తప్పించిన కౌన్సిలర్ కి. ధన్యవాదాలు తెలుపారు

# ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**జిల్లాలో 45 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు**
**హాజరుకానున్న 27018 మంది విద్యార్థులు**
**జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్**

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం

నేటి నుండి మార్చి 18 వరకు జిల్లాలో నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ యోగితారాణా, ఇంటర్ విద్య శాఖ కమిషనర్ కృష్ణాదిత్యలతో కలిసి హైదరాబాద్ నుండి ఇంటర్మీడియట్, పదవ తరగతి పబ్లిక్ పరీక్షల పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పరీక్షల ఏర్పాట్లపై మాట్లాడుతూ బుధవారం నుండి మార్చి 18 వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జిల్లాలో నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పరీక్షలకు 45 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరం, జనరల్, ఒకేషనల్ విద్యార్థులు కలుపుకొని 27018 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు నిర్వహించేందుకుగాను సంబంధిత అధికారులతో ఇది వరకే సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించడం జరిగిందని, ఈ సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ప్రభుత్వం 5 నిమిషాల సడలింపు ఇచ్చిందని, 5 నిమిషాల తర్వాత ప్రధాన గేట్లు మూసి వేయడం జరుగుతుందని స్పష్టం



చేశారు. ఇంటర్ పరీక్షల సందర్భంగా అన్ని పరీక్ష కేంద్రాలలో శానిటేషన్ తో పాటు, తాగునీరు, నిరంతరాయ విద్యుత్తు సరఫరా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రంలోకి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించడం జరగదని, పరీక్ష విధులు నిర్వహించే వారికి గుర్తింపు కార్డులు జారీ చేయడం జరుగుతుందని ,పరీక్షల సందర్భంగా ఫ్లైయింగ్ స్క్వాడ్ తో పాటు, సిట్టింగ్ స్క్వాడ్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్షల సందర్భంగా హెల్ప్ లైన్ ఏర్పాటు చేశామని, పరీక్షలకు సంబంధించి హెల్ప్ లైన్ నెంబర్ 9848309004 కు ఫోన్ చేసి తెలియజేయాలని ఆయన కోరారు. పరీక్షల సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, ఆయా శాఖల అధికారులు ప్రత్యేకించి ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలని, విద్యుత్ అధికారులు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని, మెడికల్ అండ్ హెల్త్ అధికారులు పరీక్ష కేంద్రాల వద్ద ప్రథమ చికిత్స ఏర్పాట్లు చేయాలని, శానిటేషన్, డ్రింకింగ్ వాటర్, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష కేంద్రం పరిధిలో 163 బిఎన్ఎస్ఎస్ చట్టం అమలు చేయాలని, పరీక్షలు నిర్వహించే రోజున పరీక్ష కేంద్రం చుట్టుపక్కల జిరాక్స్ కేంద్రాలన్నీ మూసివేయాలని ఆయన ఆదేశించారు. ఇంటర్ పరీక్షలకు 45 మంది చీఫ్



సూపరింటెండెంట్లు, 45 మంది డిపార్ట్మెంటల్ అధికారులను నియమించడం జరిగిందని వెల్లడించారు. జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలకు, అలాగే వచ్చే నెల 14 నుండి నిర్వహించనున్న పదవ తరగతి పరీక్షలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సవ్యంగా నిర్వహించాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కృష్ణారావు ఇంటర్మీడియట్, పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను పారదర్శకంగా,సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, నల్గొండ ఆర్ డి ఓ వై. అశోక్ రెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దస్రు నాయక్, డీఈఓ బిక్షపతి, సంబంధిత శాఖల అధికారులు, ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

# వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు**

అక్షరకలం

పదవ తరగతి, ఇంటర్ వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని, రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి, రామకృష్ణరావు అన్నారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం నుండి పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్ పి లు, విద్యాశాఖ, వైద్యశాఖ, ఆర్ టి సి , విద్యాశాఖ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి కార్యదర్శులు ,కమిషనర్లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఈ నెల 25 నుండి మార్చి 18 వరకు ఇంటర్ ప్రథమ, ద్వితీయ పరీక్షలు వుంటాయని, 10వ. తరగతి వార్షిక పరీక్షలు, మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు ఉంటాయని, ప్రతి పరీక్ష కేంద్రంలో త్రాగునీరు, పారిశుద్యం, వెలుతురు, సరిపడా పర్నిచర్ వుండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రం వద్ద మెడికల్ క్యాంపు, పోలీస్ బందోబస్తు, ప్రశ్న ,జవాబు పత్రాలను పోలీస్ బందోబస్తు మద్య పరీక్ష కేంద్రాలకు తరలించాలన్నారు.విద్యార్థులు పరీక్ష సమయానికి చేరుకునేలా, ఆర్ టి సి అధికారులు బస్సులు నడపాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంత రావు, ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, అడిషనల్ ఎస్పీ లక్ష్మీనారాయణ లతో కలిసి పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ వీసీ అనంతరం ఇంటర్మీడియట్,ఎస్.ఎస్.సి (రాజ) పబ్లిక్ పరీక్షల నిర్వహణకు సంబంధించిన సన్నద్ధతపై, జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్ని లైన్ శాఖల అధికారులతో సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా చూడాలన్నారు .ఈ సంవత్సరం జిల్లా లో ఇంటర్మీడియట్ లో మొత్తం 28 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని ప్రథమ, ద్వితీయ సంవత్సరాలకు గాను



12,813 మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరుకానున్నారన్నారు . పదవ తరగతి పరీక్షకు 50 పరీక్షా కేంద్రాలు, 8933 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాలలో తగిన ఫర్నిచర్, తాగునీరు, పారిశుద్ధ్యం, సరైన వెలుతురు, గాలి ప్రసరణ మరియు నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రశ్నాపత్రాలు, జవాబు పత్రాల భద్రత విషయంలో నిబంధనలు కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. పోలీస్ శాఖ అధికారులకు పరీక్షా కేంద్రాల వద్ద తగిన భద్రతా ఏర్పాట్లు చేయాలని, సున్నితమైన కేంద్రాల వద్ద ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. ప్రశ్నాపత్రాలు, జవాబు పత్రాల రవాణాకు అవసరమైన పోలీస్ ఎస్కార్ట్ ఏర్పాటు చేయాలని తెలిపారు. రవాణా శాఖ ద్వారా గ్రామీణ మరియు దూర ప్రాంతాల విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా తగిన బస్సు సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. వైద్య శాఖ పరీక్షా కేంద్రాల వద్ద ప్రథమ చికిత్స సదుపాయాలు, అత్యవసర సేవలు సిద్ధంగా ఉంచాలని సూచించారు.

మున్సిపల్, పంచాయతీ రాజ్ శాఖలు పరీక్షా కేంద్రాల పరిసరాల్లో పరిశుభ్రత, తాగునీటి సరఫరా నిరంతరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. విద్యుత్ శాఖ పరీక్షల సమయంలో అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా కొనసాగించేలా ప్రత్యేక బృందాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. పారదర్శక నిర్వహణ కోసం ప్రతి పరీక్షా కేంద్రంలో సిట్టింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేయాలని, అదనంగా ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, ప్రత్యేక తనిఖీ బృందాలు నిరంతరం పర్యవేక్షణ చేపడతాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, ఇంటర్మీడియట్ అధికారి రమణి, జిల్లా విద్యాధికారి సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



అక్షర కలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# పడమటి సోమారం గ్రామాభివృద్ధికి అధిక నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే ను కోరిన పాలక వర్గం



**అక్షర కలం బీబీనగర్**

బీబీనగర్ మండలం పడమటి సోమారం గ్రామ పాలక మండలి సభ్యులు, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పడమటి సోమరం గ్రామ పాలకవర్గం సభ్యులు గ్రామం లో పలు అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే తో చర్చించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బద్దం అంజయ్య మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి అధిక నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే ను కోరారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందించారని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బద్దం అంజయ్య , ఉపసర్పంచ్ తంతర పెల్లి ప్రదీప్ గౌడ్, గ్రామ వార్డు సభ్యులు ఆల్వ లింగారెడ్డి, ఆముదాల సదానందం, ఎండి రేష్మ ఉస్మాన్, దేశం శ్రీనివాస్ గౌడ్, ఆల్వ పుష్పమ్మ, బాల్ రెడ్డి, దాసరి నాగలక్ష్మి, కృష్ణ , నూనె అమృత రాములు పాల్గొన్నారు.

# కారు డ్రైవర్ నిర్లక్ష్యంతో యువకుడు మృతి

**అక్షరకలం దేవరకొండ**



రోడ్డు పక్కన దిమ్మెలపై కూర్చున్న వ్యక్తిని ఎర్టిగా కారు బలంగా ఢీ కొట్టడంతో యువకుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొండమల్లేపల్లి మండల పరిధిలోని గుమ్మడవల్లి గ్రామానికి చెందిన యువకుడు షేక్ చాంద్ పాషా తండ్రి వలీముహమ్మద్ (30) రంజాన్ ఉపవాసాల నేపథ్యంలో మంగళవారం తెల్లవారుజామున నాలుగు గంటలకే లేచి కాలకృత్యాలు తీర్చుకున్న అనంతరం గుమ్మడవల్లి గ్రామంలోని బస్టాండ్ కు ఎదురుగా ఉన్న దిమ్మెలపై కూర్చొని పళ్ళు తోముకుంటుండగా కొండమల్లేపల్లి నుండి నల్గొండకు వెళుతున్న ఎర్టిగా కారు డ్రైవర్ అతివేగం నిర్లక్ష్యంతో దిమ్మెలపై కూర్చున్న షేక్ చాంద్ పాషాను బలంగా ఢీకొట్టడంతో ఎగిరి రోడ్డుపై పడ్డాడు. దీంతో ఆ యువకుడి తలకు, కడుపుకి కాళ్లకు బలంగా గాయాలైయి రక్తస్రావం జరిగింది. చుట్టుపక్కల వాళ్ళు గమనించి 108 కి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. చికిత్స నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గురైన యువకుడి పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం నల్గొండ ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లారు. తలకు, కాళ్లకు కడుపులో బలంగా గాయాలై చికిత్స పొందుతూ షేక్ చాంద్ పాషా మృతి చెందాడు. మృతుడికి భార్య నాలుగేళ్ళ కుమార్తె ఉంది. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ అజ్మీరా రమేష్ తెలిపారు.

# బైక్ ప్రమాదంలో వ్యక్తి మృతి: దేవరకొండలో విషాదం


**అక్షరకలం దేవరకొండ**



రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఓ వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఎస్సై అజ్మీర రమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. దేవరకొండ ముత్యాలమ్మ బజార్‌కు చెందిన పులకర వెంకటయ్య (తండ్రి: మల్లయ్య) ఈ నెల 23న సాయంత్రం తన బైక్ (టి ఎస్ 05 ఎఫ్ డి 3427) పై కొండమల్లేపల్లికి బయలుదేరారు. బాపూజీ నగర్ వద్దకు రాగానే ఒక్కసారిగా కుక్క అడ్డం రావడంతో, దానిని తప్పించబోయి డివైడర్‌ను బలంగా ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో తలకు, కాళ్లకు తీవ్ర గాయాలవ్వగా మొదట దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి, అనంతరం మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని టిఎక్స్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారుజామున 4:30 గంటలకు వెంకటయ్య మృతి చెందారు. మృతుడి భార్య వెంకటమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జీవో 25కి వ్యతిరేకంగా ఉపాధ్యాయుల నిరసన

ఎల్లారెడ్డి, ఫిబ్రవరి- 24 (అక్షర కలం )ఎల్లారెడ్డి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం జీవో 25కి వ్యతిరేకంగా మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఎల్ ఎఫ్ ఎల్, ఎస్ జి టి ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రాథమిక పాఠశాల ప్రాముఖ్యత, మనుగడ దృష్ట్యా తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండాలన్నారు. 20 మంది విద్యార్థుల వరకు ఒక ఉపాధ్యాయుడు, 21 నుంచి 40 వరకు ఇద్దరు ఉపాధ్యాయులు, 41 నుంచి 60 వరకు ముగ్గురు ఉపాధ్యాయులు, 60 దాటితే ముగ్గురు ఉపాధ్యాయులు, ఒక పిఎస్ హెచ్ఎం, 80 మంది విద్యార్థులు దాటితే ముగ్గురు ఉపాధ్యాయులు, ఒక పిఎస్ హెచ్ఎం, ప్లస్ పీఈటీ ఉండాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పిఆర్టియు సంఘం బాధ్యులు, ప్రైమరీ పాఠశాలల ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# పసిబిడ్డను హత్య చేసిన అగ్రకుల దురంకారులను వెంటనే అరెస్టు చేయాలి

## ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ
## కెవిపి ఎస్ జిల్లా కార్యదర్శి అన్నంపట్ల కృష్ణ

**యాదాద్రి భువనగిరి అక్షర కలం**



కులవివక్ష పోరాట సమితి, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భువనగిరి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మంగళవారం నిరసన చేపట్టారు. నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో చాకలి కులస్తులపై దాడులకు పాల్పడి, రెండు నెలల పసిబిడ్డను అత్యంత దారుణంగా కాలితో తన్ని హత్య చేసిన అగ్రకుల పెత్తందారులు శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, సతీష్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, కన్నిరెడ్డి తదితరుల పై హత్య నేరం కింద (మర్డర్ కేసు), ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసి నిందితులను తక్షణమే రిమాండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కుల వివక్ష పోరాట సమితి జిల్లా కార్యదర్శి అన్నం పట్ల కృష్ణ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగలు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర వచ్చి ఎనిమిది దశాబ్దాలైని, నేటికీ దళిత, గిరిజన, మైనార్టీ,బడుగు బలహీన వర్గాల మీద దాడులు, హత్యలు, అత్యాచారాలు, సాంఘిక బహిష్కరణలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయని అన్నారు. గ్రామాల్లో పండుగలు, దేవతల ఉత్సవాల్లో కుల వివక్ష , అంటరానితనం, అగ్రకుల దురహంకారం , ప్రజల మధ్య విద్వేషాలు సృష్టిస్తున్నారని వారు ఆరోపించారు. దేవుని దగ్గర అందరం సమానం కాదని, దేవున్ని కొందరే పూజించాలని ఈ సంఘటన నిరూపిస్తుందని, ఇలాంటి సంఘటనల్లో అసలు దోషులను అరెస్టు చేయకపోవడం సిగ్గుచేటని అన్నారు. పోలీసులు హంతకులను కాపాడే ప్రయత్నం చేస్తున్నారని, బాధితులపై కేసులు పెడుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే దుండగులపై అత్యా నేరం కింద 103 సెక్షన్ పెట్టి దుండగులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు బర్రె సుదర్శన్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్, కెవిపి ఎస్ జిల్లా కమిటీ సభ్యులు పల్లె పాటి మాతయ్య ,ఎస్సీ ఎస్టీ రిటైర్డ్ ఉద్యోగాల సంఘం జిల్లా నాయకులు నల్ల కృష్ణ సామాజిక సంఘాల నాయకులు బొల్లేపల్లి అశోక్, కొండమడుగు రవి, అంబేద్కర్ సంఘం యువజన నాయకులు అన్నంపట్ల రమణ, దుబ్బ ప్రదీప్, గౌలికార్ విశాల్ తదితరులు పాల్గొన్నారు.

# చదువులమ్మ ఒడిలో 'బరువు' బాధ్యతలు

## -- విద్యార్థులతో చాకిరీ చేయిస్తున్న ప్రిన్సిపాల్

**అక్షరకలం దేవరకొండ**





విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి ప్రయోజకులుగా తీర్చిదిద్దాల్సిన ఒక విద్యాసంస్థ అధిపతి, వారి చేత కూలీ పనులు చేయిస్తూ వార్తల్లో నిలిచారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల (కొమ్మేపల్లి) లో విద్యార్థులతో వంట సామాన్లు, పప్పు బస్తాలు మోపిస్తున్న ఉదంతం స్థానికంగా కలకలం రేపుతోంది.

### అసలు ఏం జరిగిందంటే?

తమ పిల్లలు చదువుకుని ప్రయోజకులు అవుతారని ఎన్నో ఆశలతో తల్లిదండ్రులు వారిని గురుకుల పాఠశాలకు పంపిస్తున్నారు. అయితే, అక్కడ పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. పాఠశాల ప్రిన్సిపాల్ పర్యవేక్షణలో విద్యార్థులు చదువుకోవాల్సిన సమయంలో బరువులు మోస్తూ కనిపిస్తున్నారు. పాఠశాలకు అవసరమైన భారీ వంట పాత్రలు, సామాన్లను విద్యార్థులే మోయాల్సి వస్తోంది. స్టోర్ రూమ్ నుండి వంట గదికి పప్పు,ఇతర నిత్యావసర సరుకుల బస్తాలను విద్యార్థులతోనే మోపిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యార్థులతో ఎలాంటి శ్రమతో కూడిన పనులు చేయించకూడదు. కానీ ఇక్కడ ప్రిన్సిపాల్ స్వయంగా విద్యార్థులను పనివాళ్లలా వాడుకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

### ఆవేదనలో తల్లిదండ్రులు

"మేము పిల్లలను చదువుకోవడానికి పంపిస్తే, ఇలా బరువులు మోయించడం ఏంటి?" అని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. పాఠశాలలో సిబ్బంది కొరత ఉంటే ప్రత్యామ్నాయం చూసుకోవాలి కానీ, విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకోవడం సరికాదని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై ఉన్నతాధికారులు స్పందించి, విద్యార్థులతో చాకిరీ చేయిస్తున్న ప్రిన్సిపాల్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

# పసిపాపను హత్య చేసిన అగ్రకుల పెత్తందారులను కఠినంగా శిక్షించాలి

## జిల్లా కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో రాస్తారోకో
## రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు రత్నపురం పద్మ

**యాదాద్రి భువనగిరి అక్షర కలం**



నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో రజకులపై దాడి చేసి, పసిపాపను హత్య చేసిన అగ్రకుల పెత్తందారుల్నీ వెంటనె అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని రజక సంఘం మహిళ విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు రత్నపురం పద్మ డిమాండ్ చేశారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద రజక, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగిన రాస్తారోకో లో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పద్మ మాట్లాడుతూ నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర గ్రామంలో గత బుధవారం, మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా రజక దంపతులు స్వామివారి దర్శనం కోసం గుడిలోకి ప్రవేశించగా రజక కులస్తులు టికెట్టు లేకుండా గుడిలోపలకి రావద్దు అని రజకులపై దాడి చేయడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. అగ్రవర్ణాల వారు దాడి చేయవద్దని బాధితులు పెత్తందారుల కాళ్ళపై పడి దండం పెట్టినా వారు కనికరించలేదని ఆమె అన్నారు. రెండు నెలల పసి బిడ్డ కీర్తిని, పెత్తందారు శ్రీనివాసరెడ్డి కాళ్లపై వేసి కొట్టొద్దని ప్రాధేయపడ్డా కనికరించకుండా ఆవేశంతో ఊగిపోయిన పెత్తందార్లు, బిడ్డను కాళ్లతో తన్ని నేల కేసీ కొట్టారని ఆమె ఆరోపించారు. బిడ్డ కొన ఊపిరితో అపస్మారస్థితిలోకి వెళ్ళి పోగా, ఆసుపత్రికి తీసుకెళ్లగా ఆ పసిపాప మృత్యువుతో పోరాడి శనివారం రోజు మరణించిందని ఆమె అన్నారు. ఇంత పెద్ద సంఘటన జరిగినా పోలీసు యంత్రాంగం బాధితుల పక్షాన కేసు నమోదు చేయకుండా బాధితులపైనే తిరిగి కేసు నమోదు చేశారని ఆమె ఆరోపించారు. అగ్రకులాల పెత్తందార్లకు పోలీసులు వత్తాసు పలకడం సరైంది కాదన్నారు. పసిపాప హత్యకు కారణమైన దోషులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించే వరకు పోరాటం కొనసాగుతుందని ఆమె హెచ్చరించారు. బాధిత కుటుంబానికి రక్షణ కల్పించి నష్టపరిహారాన్ని అందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రజకులపై దాడులను ఇలాంటి అరాచకాలను ఆపేందుకు రజకులకు రక్షణ చట్టాన్ని తీసుకు రావాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ రాస్తారోకో కార్యక్రమంలో జిల్లా రజక సంఘం అధ్యక్షులు జూపల్లి నగేష్, ఉపాధ్యక్షులు సిరికొండ శివకుమార్, బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కొత్త నర్సింహ స్వామి, మండల అధ్యక్షులు జిన్నా మల్లేష్, నియోజకవర్గం అధ్యక్షులు సాబన్కార్ వెంకటేష్, సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్,రజక సంఘం జిల్లా నాయకులు రత్నపురం బలరాం, రజక , ప్రజా సంఘాల నాయకులు మరిపెల్లి శ్రీనివాస్,మరికుక్కల శ్రీనివాస్, రత్నపురం శేఖర్, సిరికొండ ఉపేందర్, ముదిగొండ వెంకటేష్, జూపెల్లి నర్సింహ, నాయిని ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఇరిగేషన్ ప్రాజెక్టుల భూసేకరణ పనులు వేగవంతం చేయాలి

## రెవిన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**



జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి మరియు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజక్టులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో రెవెన్యూ, ఇరిగేషన్ ఎస్‌డీసి , ఆర్ ‌ఉ ఆర్, ల్యాండ్ అక్విజిషన్ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన అన్ని సాగునీటి ప్రాజెక్టుల పనులలో పురోగతి తీసుకురావాలన్నారు. విభాగాల వారీగా సమీక్షించిన ఆయన, భూసేకరణ, పునరావాసం (అర్ అండ్ అర్ ), పరిహారం చెల్లింపులు తదితర అంశాలలో ఉన్న పెండింగ్ విషయాలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. భూసేకరణ ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం జరగకుండా నిబంధనల ప్రకారం రైతులకు తక్షణమే పరిహారం చెల్లించాలని స్పష్టం చేశారు. ప్రాజక్టులు పూర్తి అయితే వేల ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉందని, రైతులకు ప్రత్యక్ష లబ్ధి చేకూరేలా అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ సమావేశంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్,ఆర్డీవోలు, రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.



## సాతెల్లిలో మహిళా సమైక్య భవన నిర్మాణానికి భూమి పూజ




ఎల్లారెడ్డి,ఫిబ్రవరి– 24 (అక్షర కలం) ఎల్లారెడ్డి మండలంలోని సాతెల్లి గ్రామంలో మంగళవారం ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశానుసారం మహిళా సమైక్య భవన నిర్మాణానికి సర్పంచ్ రాధా నాగరాజ్ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భాను, వార్డు సభ్యులు రవి, దుర్గమ్మ, పంచాయతీ కార్యదర్శి స్వప్న, పి ఆర్ ఏ ఈ పిచ్చయ్య, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మైనర్ బాలిక వికలాంగురాలిపై అత్యాచారం నిందితునికి 20 సంవత్సరాల జైలు శిక్ష

వనపర్తి జిల్లాఎస్పీ సునిత రెడ్డి

అక్షర కలం వనపర్తి :



మైనర్ మానసిక వికలాంగురాలిపై అత్యాచారం ఘటన కేసులో న్యాయస్థానం కఠిన తీర్పు రూ. 25 వేల జరిమానా విధింపు నేరస్తుల్లో గుబులు పుట్టించిన తీర్పు నేరస్తుల్లో భయం నింపుతున్న కఠిన తీర్పులు న్యాయస్థానంపై జిల్లా ఎస్పీ ప్రశంసలు జిల్లాలో నేరాలకు పాల్పడితే శిక్షలు తప్పవు జిల్లా ఎస్పీ మైనర్ మానసిక వికలాంగురాలిపై జరిగిన అత్యాచార కేసులో నేరం రుజువవ్వడంతో నిందితునికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ. 25 వేల జరిమానా విధిస్తూ వనపర్తి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.ఆర్. సునీత ఈ రోజు తేది 24-02-2026 నాడు కఠిన తీర్పునిచ్చినట్లు జిల్లా ఎస్పీ సునిత రెడ్డి,తెలిపారు.కేసు వివరాలు వనపర్తి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కీర్యాతాండ, అప్పాయిపల్లి గ్రామానికి చెందిన మైనర్ మానసిక వికలాంగురాలిపై అదే ప్రాంతానికి చెందిన లావుడ్య అక్షయ్ అనే వ్యక్తి తేది 24-10-2024 న మధ్యాహ్న సమయంలో అత్యాచారానికి పాల్పడ్డాడు.బాలిక ఇంటి దగ్గర ఎవరూ లేని సమయాన్ని ఆసరాగా తీసుకుని, ఫోన్‌లో బొమ్మలు చూపిస్తానని నమ్మించి ఇంటి సమీపానికి పిలిపించి, బలవంతంగా అత్యాచారం చేసినట్లు బాలిక అమ్మమ్మ ఈ ఘటనను గమనించి బొంబాయిలో ఉంటున్నా కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా, బాలిక తల్లి వనపర్తి రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న వెంటనే అప్పటి వనపర్తి రూరల్ ఎస్సై జలంధర్ రెడ్డి కేసు నమోదు చేయగా,అప్పటి సీఐ కృష్ణయ్య దర్యాప్తు చేపట్టారు.దర్యాప్తులో భాగంగాసాంకేతిక ఆధారాలు సేకరణ బాధితురాలి వాంగ్మూలం నమోదు అవసరమైన చట్టపరమైన చర్యలు పూర్తి చేసి నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. అనంతరం కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు పెన్నులు పంపిణీ.

సీతానగరం గ్రామ ఉప సర్పంచ్ వరికుప్పల ఎల్లయ్య





మునగాల : ఫిబ్రవరి 24 (అక్షర కలం)

విద్యార్థులు ఉన్నత విద్యనభ్యసించి మంచి స్థాయికి చేరుకోవాలని సీతానగరం గ్రామ ఉపసర్పంచ్ వరికుప్పల ఎల్లయ్య సూచించారు. మంగళవారం సీతానగరం గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 1తరగతి నుండి 5వ తరగతి విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్లు , పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి విద్యార్థి పేదరికాన్ని అధిగమించి విద్యలో రాణించినప్పుడే భవిష్యత్ ఉజ్వలమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్, పాఠశాల క్లాస్ టీచర్ వెంకటేశ్వర్లు గ్రామ పంచాయతి కార్యదర్శి నవిత మూడో వార్డు మెంబర్ పుల్లూరు ఉపేందర్ , సీనియర్ జర్నలిస్ట్ పడిశాల నాగరాజు , పడిశాల ఉదయ్ విద్యార్థిని ,విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## సౌత్ జోన్ అల్ ఇండియా యూనివర్సిటీ నేషనల్స్ చెస్ పోటీలకు ఎంపికైన అల్లీపూర్ గ్రామ క్రీడాకారుడు డి.నవీన్.

చిన్న చింతకుంట ఫిబ్రవరి 24. అక్షర కలం :



ఈ నెల ఫిబ్రవరి 23వ తేదిన మహబూబ్ నగర్ జిల్లా, పాలమూరు యూనివర్సిటీ లో సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ చెస్ ఎంపికలు నిర్వహించిన సందర్భంగా దేవరకద్ర నియోజకవర్గం చిన్నచింతకుంట మండలం అల్లీపురం గ్రామానికి చెందిన డి. నవీన్ తండ్రి బాలస్వామి అను విద్యార్థి నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ లోని హాసిని బి పి ఈ డి కాలేజ్ లో ఫస్ట్ ఇయర్ చదువుతూ చెస్ పోటీలలో పాల్గొని వరుసగా ( 5/4 ) రౌండ్స్ గెలుపొంది, వచ్చే నెల మార్చి 02 నుండి 06 వ తేదీ వరకు తమిళనాడు రాష్ట్రంలోని, తిరుచిరప్పల్లి, భారతీదాసన్ యూనివర్సిటీ లో జరగబోయే సౌత్ జోన్ అల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ నేషనల్స్ చెస్ పోటీలకు పాలమూరు విశ్వ విద్యాలయం తరుపున పాల్గొననున్నట్లు పాలమూరు యూనివర్సిటీ పి డి శ్రీనివాసులు తెలుపడం జరిగింది. మహబూబ్నగర్ జిల్లా చిన్న చింతకుంట మండలం అల్లిపూర్ గ్రామం పేరు నిలబెట్టినందుకు గ్రామస్తులు నవీన్ కు సంబంధిత అధికారులకు హర్షం వ్యక్తం చేశారు.

# పరిశ్రమల అనుమతుల విషయంలో ఆలస్యం చేయవద్దు

### పారదర్శకతతో అనుమతులు మంజూరు చేయాలి కలెక్టర్ ప్రావిణ్య

సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..

జిల్లా లో పరిశ్రమల అనుమతుల ప్రక్రియలో ఆలస్యం జరగకుండా ప్రభుత్వం అమలు చేస్తున్న ౧+ -ఉూౠౠ విధానం ప్రకారం పారదర్శకతతో ,వేగవంతంగా మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు మంగళవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా పరిశ్రమల ప్రమోషన్ కమిటీ––టీఎస్ ఐపాస్ ꠲ సిఎస్ఆర్ నిధులపై సమీక్ష సమావేశం నిర్వహించారు . ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... పరిశ్రమల అనుమతుల ప్రక్రియలో ఆలస్యం జరగకుండా ప్రభుత్వం అమలు చేస్తున్న ౧+ – ఉూౠౠ విధానం ప్రకారం పారదర్శకత, వేగం తప్పనిసరి అని స్పష్టం చేశారు. పరిశ్రమలకు అవసరమైన అన్ని అనుమతులను ఒకే వేదికపై అందించే విధానాన్ని అధికారులు కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. కాలుష్య నియంత్రణ మండలి అనుమతుల పరిశీలనలో ఎలాంటి పొరపాట్లుకు తావుకుండా అధికారులు ఖచ్చితత్వంతో వ్యవహరించాలనిపేర్కొన్నారు. ఈ



సమావేశంలో సిఎస్ఆర్ నిధుల వినియోగంపై కూడా కలెక్టర్ విస్తృతంగా సూచనలు చేశారు. విద్య, ఆరోగ్యం, హాస్టల్ సంక్షేమం వంటి అత్యవసర రంగాలకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని సంబంధిత శాఖలకు ఆదేశించారు. ప్రభుత్వ శాఖలు ప్రతిపాదించిన అత్యవసర అభివృద్ధి కార్యక్రమాలకు సిఎస్ఆర్ నిధులను సమర్థవంతంగా వినియోగించాల్సిన అవసరాన్ని వివరించారు. సంక్షేమ శాఖల హాస్టళ్లలో విద్యార్థులకు అవసరమైన సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాలకు న్యూట్రిషన్ కిట్ల సరఫరా, మెడికల్ కళాశాల స్పోర్ట్స్ గ్రౌండ్ అభివృద్ధి , విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్ల పంపిణీ, ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ క్లాసుల ఏర్పాటు, మోడల్ స్కూల్స్––సైన్స్ ల్యాబ్‌ల అభివృద్ధి, ꠲ా వాటర్ ప్లాంట్లు , టాయిలెట్ల నిర్మాణం వంటి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న హాస్టల్ భవనాల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని ఈ డెబ్ల్యు ఐ డి సి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు . పారిశ్రామిక వేత్తల సహకారంతో సిఎస్ఆర్ నిధులను పారదర్శకంగా వినియోగించాలన్నారు.ఈ సమావేశంలో ఇంచార్జ్ అదనపు కలెక్టర్ పాండు, సిపిఒ బాలశౌరి, జిఎం డిఐసి తుల్జారాం నాయక్, ఎల్‌డిఎం నర్సింగరావు, ఇడబ్ల్యూఐడిసి ఇంజనీరింగ్ అధికారులు ,సంబంధిత శాఖల అధికారులు ,సిబ్బంది పాల్గొన్నారు.

# డబ్బులు లేకున్నా వృద్ధప్య పెన్షన్ కార్డు ఇస్తే సారా పోస్తాం:

ఉంద్యాల గ్రామంలో గుప్పు మంటున్న సారా?

చూచి చూడనట్లు వెళ్తున్న ఆప్కారి అధికారులు. అబ్కారి అధికారులు దొరికిన వారిని వారి బండి మీద ప్రజలు మహిళలు చూస్తుండగానే తీసుకొని పోయి మధ్యలోనే వదిలేసి వెళుతున్నారు.

సారా విక్రయ దారులతో ఎక్సైజ్ అధికారులకు మూడు పూలు ఆరు కాయలు చేసుకుంటున్న అధికారులు.

చిన్న చింతకుంట ఫిబ్రవరి 24. అక్షర కలం

: చిన్న చింతకుంట మండల పరిధిలోనే ఉంద్యాల గ్రామం సారా తయారీలో ప్రసిద్ధి. సార సేవించే మనుషులు కాళ్లు చేతులకు బలం లేకుండా నిస్సాయ స్థితిలో ఉంటారు అని మహిళలు తెలుపుతున్నారు.సార తయారుచేయు విధానంలో



నల్ల బెల్లం, సార సర్టికలు, మత్తు గోలీలు, పంట చేనులో వాడే యూరియా కలిపి తయారుచేస్తారు.ఇట్టి విషయం జిల్లా మండల ఆప్కారి అధికారులకు తెలుసు అని గ్రామ మహిళలు తెలుపుతున్నారు. ప్రతిరోజు తెల్లవారుజాము 4 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు బస్టాండ్ కూడలి ఇండ్ల వెనికి భాగంలో కంప పొదల మధ్య భాగంలో బస్టాండ్ కూడాలీలో సార విక్రయిస్తుంటారు అని గ్రామ ప్రజలు మహిళలు తెలుపుతున్నారు. ఇట్టి విషయంపై ఆప్కారి అధికారులకు ఎన్నో సార్లు ఫిర్యాదులు చేసిన ఫిర్యాదు చేసిన రోజు లేక రెండు మూడు రోజులలో వచ్చి అనుమానితులను తీసుకువెల్లి మార్గం మధ్యలో సంప్రదింపులు చేసుకొని వదిలేస్తున్నారు. లేదంటే తాసిల్దార్ ముందు బైండ్ ఓవర్ చేసేస్తారు. అంతే ఇద్దరి అధికారుల కనుసైగలో గ్రామ లోని పెద్ద మనుషుల సమక్షంలో పూచికత్ మీద వదిలేస్తున్నారు అని ప్రజలు మహిళలు తెలుపుతున్నారు. వారము లేఖ రెండు వారల తర్వాత మల్ల తిరిగి వచ్చి యధావిధిగా సారా అమ్ముతున్నారు అని మహిళలు తెలుపుతున్నారు. సారాను అధికంగా యూత్ వారే తాగి కాళ్లు చేతులు ఆడని దుస్థితిలో ఇంటిలో పడి ఉన్నారు అని మహిళలు అంటున్నారు. మా వారు బస్టాండ్ కూడలికి వెళ్ళగా డబ్బులు లేవంటే నీ వృద్ధాప్య పెన్షన్ కార్డు ఇస్తే పెన్షన్ వచ్చిన తర్వాత నేను డబ్బులు పట్టుకొని మిగతావి మీకు ఇస్తామని సారా పోస్తున్నట్లు గ్రామ మహిళలు తెలుపుతున్నారు. సారా ఒప్పందం చేసుకొని కార్డు వాళ్ళ దగ్గరనే పెట్టుకుంటున్నారు అని మహిళలు తెలుపుతున్నారు. సంబంధిత అధికారులు సారా బట్టిలపై, సారా విక్రయదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామ మహిళలు కోరుతున్నారు.

## జడ్చర్ల వృద్ధాశ్రమంలో జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి పర్యటన

వృద్ధుల సమస్యలపై నేరుగా విచారణ

-- హక్కుల పరిరక్షణకు భరోసా

మహబూబ్ నగర్. ఫిబ్రవరి 24. అక్షర కలం :

మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల పట్టణంలోని వృద్ధాశ్రమాన్ని మంగళవారం జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి శ్రీమతి డి. ఇందిరా సందర్శించారు. రాష్ట్ర న్యాయ సేవా సంస్థ మార్గదర్శకాలు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆదేశాల మేరకు ఈ పర్యటన చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వృద్ధుల ఆరోగ్య స్థితి, నివాస గదుల పరిశుభ్రత, ఆహార వసతి, ఔషధ సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించారు. వృద్ధులతో ప్రత్యేకంగా మాట్లాడి వారి రోజువారీ జీవన పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆశ్రమంలో అందిస్తున్న సేవలపై సంతృప్తి వ్యక్తం చేస్తూనే, వృద్ధులకు మరింత సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని నిర్వాహకులకు సూచించారు. వృద్ధ తల్లిదండ్రులు మరియు వయోవృద్ధుల పోషణ, సంక్షేమానికి సంబంధించిన చట్టం ప్రకారం వారికి కల్పించిన రక్షణలు, పోషణ పొందే హక్కు, గౌరవప్రదమైన జీవనం గడపే హక్కు వంటి అంశాలను విపులంగా వివరించారు. పిల్లలు లేదా కుటుంబ సభ్యులు పోషణ చేయకపోతే చట్టబద్ధంగా ఫిర్యాదు చేసి న్యాయం పొందే అవకాశం ఉందని స్పష్టం చేశారు. వృద్ధులు ఎదుర్కొంటున్న వ్యక్తిగత, కుటుంబ సంబంధిత సమస్యలను శ్రద్ధగా విని, అవసరమైన వారికి ఉచిత న్యాయ సహాయం అందించేందుకు జిల్లా న్యాయ సేవా సంస్థ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని భరోసా ఇచ్చారు. తమ హక్కుల కోసం ఎవరూ భయపడకుండా ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఇంటి పన్ను వసూలు వేగవంతం చేయాలి

మందమర్రి, ఫిబ్రవరి 24 అక్షర కలం ప్రతినిధి:

మండలంలో ఇంటిపన్ను వసూలు వేగవంతం చేసి, ఫిబ్రవరి 25 వరకు అన్ని గ్రామ పంచాయతీల్లో 100 శాతం ఇంటి పన్ను వసూలు పూర్తి చేయాలని మండల పంచాయత్ అధికారి ఎం సత్యనారాయణ సూచించారు. మంగళవారం ఆయన మండలంలోని అందుగుల పేట గ్రామపంచాయతీని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇంటి పన్నులతో పాటు పెండింగ్లో ఉన్న ట్రేడ్ లైసెన్సులను సంబంధిత దుకాణాల యజమాలతో మాట్లాడి, వెంటనే రెన్యువల్ చేయించాలన్నారు. 15వ ఫైనాన్స్ కమిషన్ గ్రాండ్ నుండి పెండింగ్ బిల్లులు వెంటనే పేమెంట్ పూర్తి చేయాలని తెలిపారు. అదేవిధంగా పెండింగ్లో ఉన్న ఆర్టిఐ దరఖాస్తులను సైతం వెంటనే దరఖాస్తుదారులు కోరినా సమాచారాన్ని అందజేసి, ఒక కాపీని మండల ఎంపీడీవో కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. ప్రతిరోజు ఉదయం 9 గంటల లోపే అటెండెన్స్ ఇచ్చి, వెంటనే డిఎస్ఆర్ నమోదు చేయాలని తెలిపారు. ప్రతి గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిస్తూ, ఎక్కడ ప్లాస్టిక్ వ్యర్థాలు, ఇతర వ్యర్థాలు లేకుండా గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. నర్సరీల నిర్వహణకు ప్రత్యేక శ్రద్ధ వహించి, జెర్మినేషన్ వంద శాతం ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామపంచాయతీ అన్ని రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి కే వీరేందర్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## దానవాయిగూడెం పార్క్ ఏరియా మేకల నారాయణ బోర్డు ప్రాంతంలో ధర్నా







**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం దానవాయిగూడెం పార్క్ ఏరియా వాసులు మేకల నారాయణ బోర్డు ప్రాంతంలో ధర్నా నిర్వహించారు . ఆ ఏరియా లో ఉన్న ప్రజలు డస్ట్ ప్రాబ్లమ్ తో అనేక రకాలుగా ఇబ్బందులకు గురవుతున్నామని మున్సిపల్ కమిషనర్ కు , ఖమ్మం జిల్లా కలెక్టర్ కు , పొల్యూషన్ బోర్డుకి , ఆర్టిఏ ఆఫీసర్ కి , మంత్రి కి వినతి పత్రాలు ఇవ్వటం జరిగినది . కానీ ఇంత వరకు ఎవరి నుంచి కూడా స్పందన లేకపోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తూ నిరసనకు దిగారు . ఈ విషయం తెలుసుకున్న త్రీ త్రీటౌన్ సిఐ మోహన్ బాబు ఆ ప్రాంతానికి వచ్చి విషయాన్ని పరిగణనలోకి తీసుకొని హామీ మేరకు ధర్నాను విరమింప చేయడం జరిగిందని ఆ ప్రాంత వాసులు తెలియజేశారు . దానవాయిగూడెం పార్కు ఏరియా 48వ డివిజన్ ప్రాంతము నందు సివిక్ కాంట్రాక్టు కంపెనీ వారు మున్నేరు కరకట్ట నిర్మాణం కొరకు మిక్సింగ్ ప్లాంట్ ను ఆ ప్రాంతం నందు ఏర్పాటు చేయడం జరిగినది . దానికోసం వచ్చే హెవీ వెహికల్స్ లో అధికలోడుతో రాకపోకలు సాగించడం వలన రోడ్డుకు ఇరువైపులా ఉన్నటువంటి ఇండ్లలోకి దుమ్ము , దూళి రావడం వలన నివాసస్తులు అనారోగ్యానికి గురవుతున్నారు . కొంతమంది చనిపోవడం కూడా జరిగినది . రోడ్డు మీద వెళ్లే వాహనదారులు కూడా ఈ దుమ్ము వలన ట్రాఫిక్ సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు . ఇటీవలే ఆ ప్రాంతంలో నివసించే వాసి గంద్ర వెంకటేశ్వర రావు అనే వ్యక్తి ఈ డస్ట్ వల్ల ఊపిరితిత్తులు పాడైపోయి చనిపోవడం జరిగిందని అన్నారు . పెద్దవయసు వారు , చిన్న పిల్లలు ఈ డస్ట్ వల్ల తరచు హాస్పిటల్స్ చుట్టూ తిరుగుతున్నారు . తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని కోరారు .

## ఇంద్రేశంను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం

**పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి వెల్లడి**



**సంగారెడ్డి ప్రతినిధి,అక్షర కలం..**

నూతనంగా ఏర్పడిన ఇంద్రేశం మున్సిపాలిటీని సమిష్టి సహకారం, సమన్వయంతో ఆదర్శంగా తీర్చిదిద్దుదామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని రామేశ్వరంబండ వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మున్సిపాలిటీ తొలి పాలకవర్గ సమావేశానికి మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజా ప్రతినిధులుగా పని చేసే అవకాశం కొద్ది మందికే లభిస్తుందని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాబోయే ఐదేళ్లపాటు ప్రతి వార్డుని ఆదర్శంగా తీర్చిదిద్దుకోవాలని కోరారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. ఇంద్రేశం మున్సిపల్ అభివృద్ధికి ఇప్పటికే 15 కోట్ల రూపాయలు మంజూరు కావడం జరిగిందని.. అతి త్వరలో వీటికి సంబంధించిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయబోతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందించే నిధులతో పాటు సి ఎస్ ఆర్ నిధులను సైతం అభివృద్ధి పనులకు కేటాయించబోతున్నట్లు తెలిపారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ఇంద్రేశం మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దాలని కోరారు. అనంతరం నూతన పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కుశంగుల ప్రమీల, వైస్ చైర్మన్ పట్లొల్ల హరీష్ రెడ్డి, కౌన్సిలర్లు రమేష్,వంకడోత్ రమేష్ మున్సిపల్ కమిషనర్ అజయ్ రెడ్డి, కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ జగద్గురు ఆది శంకరాచార్యుల విగ్రహ స్థాపన మండప నిర్మాణ పూజా కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులి మామిడి రాజు

**సంగారెడ్డి ప్రతినిధి, అక్షరకలం..**

జహీరాబాదుకు సమీపంలో ని బర్దిపూర్ ఆశ్రమంలో నూతనంగా నిర్మిస్తున్నటువంటి శ్రీశ్రీశ్రీ జగద్గురు ఆది శంకరాచార్యుల విగ్రహ ప్రతిష్ట నిమిత్తము నూతంగా నిర్మిస్తున్న మండప నిర్మాణానికి పూర్తిగా టేకు కట్టెను ఉపయోగించి అద్దాల మేడను నిర్మించుటకొరకు ఈ రోజు బర్దిపూర్ ఆశ్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులి మామిడి రాజు చేతుల మీదుగా ప్రతేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించి ఇట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమం శ్రీశ్రీశ్రీ 1008 వైరాగ్య శిఖామణి అవధూత మహారాజ్, డా. సిద్దేశ్వర నందగిరి మహారాజ్ ల సమక్షంలో మరియు వేదంపండితుల మంత్రోచ్చారణల నడుమ ఇట్టి కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ అల్లాడి వీరేశం, రాజు పటేల్, నర్సింలు, మన్నె మల్లేశం మరియు పండితులు మరియు పి. ఎం ఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.



# మాంటిసోరి హై స్కూల్ టీచర్ ఇల్లందు పట్టణ ప్రథమ పౌరురాలు కావడం అభినందనీయం.-- -- నెడుం తుండం,డాక్టర్ సుధాకర్.

**అక్షర కలం / ఇల్లందు.**

ఇల్లందు పట్టణంలోని ప్రముఖ ఇంగ్లీష్ మీడియం పాఠశాల మాంటిసోరి హైస్కూల్లో టీచరుగా 17 సంవత్సరాలుగా పనిచేసిన దొడ్డ కిరణ్ మిత్ర నేడు ఇల్లందు మున్సిపల్ చైర్పర్సన్ గా పట్టణ ప్రథమ పౌరురాలుగా ఎన్నుకోబడటం మాంటిస్సోరి పాఠశాల యాజమాన్యానికి అధ్యాపక బృందానికి గర్వకారణంగా ఉందని ఇది ఎంతో అభినందనీయమని మాంటిసోరి పాఠశాల కరస్పాండెంట్ నెడుం తుండం, డైరెక్టర్ డాక్టర్ సుధాకర్లు అన్నారు. మంగళవారం మాంటిస్సోరి హైస్కూల్లో ఏర్పాటు చేసిన అభినందన సభలో ముఖ్య అతిథులుగా ఇల్లందు మున్సిపల్ నూతన చైర్పర్సన్ దొడ్డ కిరణమిత్ర డానియల్ దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన చైర్పర్సన్ దొడ్డ కిరణ్మిత్ర డానియల్ దంపతులను మాంటిసోరి పాఠశాల కరస్పాండెంట్ నెడుము తుండం, డైరెక్టర్ డాక్టర్ సుధాకర్లు వారిని ఘనంగా షాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాంటిసోరి పాఠశాలలో ఎంతో క్రమశిక్షణగా సమయపాలన చేస్తూ తను



బోధించే సబ్జెక్టు విషయంలో విద్యార్థులందరి చేత మన్ననలు పొందుతూ సుదీర్ఘకాలంగా 17 సంవత్సరాల పాటు అనగా మొన్నటి వరకు ఉపాధ్యాయురాలుగా పనిచేసి ఇటీవల జరిగిన ఇల్లందు మున్సిపల్ ఎన్నికలలో మొదటిసారిగా రెండవ వార్డు కౌన్సిలర్ గా గెలుపొంది ఇల్లందు మున్సిపల్ పట్టణ ప్రథమ పౌరురాలుగా ఎన్నుకోబడటం తను పనిచేసిన పాఠశాలకే చీఫ్ గెస్ట్ గా రావడం ఎంతో అభినందనీయమని వారన్నారు. ఇటీవల జనవరి రెండవ తేదీన మాంటిసోరి పాఠశాలలో జరిగిన స్కూల్ అన్యువల్ సెలబ్రేషన్ లో చీఫ్ గెస్ట్ గా వచ్చిన సిబిఐ మాజీ డైరెక్టర్ లక్ష్మీనారాయణ ఉపన్యాసంలో చెప్పిన ముఖ్యమైన విషయాన్ని నేడు దొడ్డ కిరణ్ మిత్ర నిజం చేసిందని వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. సిబిఐ మాజీ డైరెక్టర్ లక్ష్మీనారాయణ విద్యార్థులను ఉపాధ్యాయులను ఉటంకిస్తు మాట్లాడుతూ తాము చదువుకున్న పాఠశాలకు తామే చీఫ్ గెస్ట్ గా వచ్చేంత ఎత్తుకు ఎదగాలని ఆనాడు వారు కోరారని ఆ మాటను మాంటిసోరి పాఠశాల ఉపాధ్యాయురాలుగ పనిచేసినదొడ్డ కిరణ్ మిత్ర నేడు అదే పాఠశాలకు మున్సిపల్ చైర్పర్సన్ గా చీఫ్ గెస్ట్ గా వచ్చి సిబిఐ మాజీ డైరెక్టర్ లక్ష్మీనారాయణ మాటను నిజం చేయడం అభినందనీయమని వారు అన్నారు. దొడ్డ కిరణ్ మిత్ర ను స్ఫూర్తిగా తీసుకొని పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు మంచి ఉన్నత స్థాయికి ఎదగాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో స్టేట్ అండ్ సెంట్రల్ మాంటిసోరి పాఠశాల హెడ్ మాస్టర్లు బిజ్జయు, నిషా, జీనా, రాజ్ కుమార్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షల నిర్వహణకు పటిష్టమైన ఏర్పాట్లు-- జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**సంగారెడ్డి ప్రతినిధి, అక్షర కలం..**

జిల్లాలో రేపటి నుండి ప్రారంభమవుతున్న ఇంటర్మీడియట్ పరీక్షలు మరియు మార్చి 14 నుండి ప్రారంభమయ్యే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సమర్ధవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు.పరీక్షల నిర్వహణపై మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఇంటర్మీడియట్, పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు చోటుచేసుకోకుండా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రశ్నాపత్రాల రవాణా నుండి పరీక్షా కేంద్రాలకు చేరేవరకు కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో ఫర్నిచర్ కొరత లేకుండా, విద్యార్థులకు తగిన కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు.జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్న కలెక్టర్ పి. ప్రావీణ్య, జిల్లాలో పరీక్షల నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్లను సీఎస్కు వివరించారు.ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు జిల్లావ్యాప్తంగా 54 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 54 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 22 మంది అదనపు సూపరింటెండెంట్లు, 54 మంది డిపార్ట్మెంటల్



అధికారులను నియమించినట్లు తెలిపారు. పరీక్షల పర్యవేక్షణకు మూడు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, నాలుగు సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలకు 17,762 మంది, ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 18,224 మంది విద్యార్థులు హాజరుకానుండగా, జిల్లాలో మొత్తం 35,986 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు.మార్చి 14 నుండి ప్రారంభమయ్యే పదవ తరగతి పరీక్షలకు జిల్లాలో 24,657 మంది విద్యార్థులు హాజరుకానున్నారనీ ,ఈ పరీక్షల కోసం 123 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా పరీక్షా కేంద్రాల వద్ద తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో నిషేధాజ్ఞలు అమలు చేయడంతో పాటు జిరాక్స్ కేంద్రాలను తాత్కాలికంగా మూసివేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు.అన్ని పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, పరిశుభ్రత, నిరంతర విద్యుత్ సరఫరా, మరుగుదొడ్లు వంటి కనీస మౌలిక వసతులు కల్పించినట్లు తెలిపారు. ప్రథమ చికిత్స సదుపాయం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. కేంద్రాలను ముందస్తుగా తనిఖీ చేసి అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.పరీక్షా కేంద్రాల్లో విధులు నిర్వహించే సిబ్బందికి గుర్తింపు కార్డులు జారీ చేసామని తెలిపారు. విద్యార్థులు పరీక్ష సమయానికి కనీసం ఒక గంట ముందుగా కేంద్రాలకు చేరుకోవాలని సూచించామని, సెల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రాల్లో అనుమతించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.అన్ని శాఖల సమన్వయంతో ఇంటర్మీడియట్ మరియు పదవ తరగతి పరీక్షలను విజయవంతంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్పేర్కొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్లో అదనపు కలెక్టర్ పాండు, డీఈవో వెంకటేశ్వర్లు, డిఐఈఓ గోవింద్ రామ్, డిటిఓ కవిత, జడ్పీ సీఈవో, డిపిఓ జానకి రెడ్డి, డిఎంఎల్హెచ్ఓ వసంత్ రావు, ఆర్టీసీ, పోస్టల్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ వనితసంతోష్,వైస్ చైర్మన్ షఫీ,కౌన్సిలర్ వీణ హరీష్ లకు ఘన సన్మానం

**సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..**



సంగారెడ్డి పట్టణ ఆర్యవైశ్య సంఘం, వాసవి మహాసంస్థాన్ ఆధ్వర్యంలో సంగారెడ్డి మున్సిపల్ చైర్మన్ కూన వనిత సంతోష్ కుమార్, వైస్ చైర్మన్ షఫీ అహ్మద్, 21 వార్డు కౌన్సిలర్ తోపాజి వీణ హరీష్ సన్మాన కార్యక్రమం మంగళవారం వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఘనంగా నిర్వహించారు. నూతన చైర్మన్ వనిత మాట్లాడుతూ ఆర్యవైశ్యులు అందరి కృషి వల్లే తాను మున్సిపల్ చైర్మన్ స్థాయి వరకు ఎదిగినట్లు చెప్పారు. ఇలాంటి సహకారం కావాలన్నా అందిస్తారని పేర్కొన్నారు. ఆర్య వైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తోపాజి అనంత కిషన్ మాట్లాడుతూ.. తన కోడలు వీణ కౌన్సిలర్ గా విజయంలో ఆర్యవైశ్యుల సహకారం మర్చిపోలేనని చెప్పారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మ్యాడం రాధా కిషన్, జూలకంటి బుచ్చిలింగం, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు కొంపల్లి విద్యాసాగర్ ప్రధాన కార్యదర్శి నామ శ్రీనివాస్, కోశాధికారి ఆమెటి భాస్కర్, యువజన సంఘం అధ్యక్షుడు తోపాజి హరీష్, వాసవి మహా సంస్థాన్ కోశాధికారి జూలకంటి మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పెల్లి సత్యంబాబు మృతి బాధాకరం.

**బిజెపి పార్టీ సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు మల్లెబోయిన వెంకటేష్ బాబు**

**అనంతగిరి : ఫిబ్రవరి 24 (అక్షర కలం)**

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఉప్పెల్లి సత్యం బాబు మృతి బాధాకరమని బిజెపి పార్టీ సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు మల్లెబోయిన వెంకటేష్ బాబు అన్నారు. సోమవారం అనంతగిరి మండల గ్రామంలోని ఉప్పెల్లి సత్యంబాబు పార్థిహదేహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి మృతుని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్దలు తదితరులు పాల్గొని నివాళు లర్పించారు.



## ఇళ్లను కోల్పోయిన బాధితులకు స్థలాల కేటాయింపులో ఆలస్యం

**ఎంఆర్వోకు వినతిపత్రం -- స్థలాలు ఇచ్చే వరకు పనులు ఆపాలంటూ డిమాండ్**

**నవపేట్ .ఫిబ్రవరి 24. అక్షర కలం :**

నవాబుపేట మండల కేంద్రంలో ఎర్ర సత్యం చౌరస్తా నుంచి లోపలి రేవు రోడ్డులో గొల్ల బాలయ్య ఇంటి వరకు చేపట్టిన రోడ్డు విస్తరణలో నాలుగు సంవత్సరాల క్రితం పలువురు కుటుంబాలు తమ ఇళ్లను కోల్పోయిన విషయం తెలిసిందే. అప్పటి సర్పంచ్ మరియు సంబంధిత అధికారులు బాధితులకు ప్రత్యామ్నాయంగా ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. దీనికి అనుగుణంగా సర్వే నంబర్ 105/772ను గుర్తించి, బాధితులందరికీ జిల్లా కలెక్టర్ ద్వారా



ఆమోదం కోసం ఫైలు సిద్ధం చేసినప్పటికీ ఇప్పటివరకు అమలులోకి రాకపోవడంతో బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాలుగు సంవత్సరాలుగా 'ఇప్పుడు--అప్పుడు' అంటూ నాన్చుతూ వస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న చిన్నచిన్న స్థలాల్లో ఇళ్లు నిర్మించుకోలేక, మరుగుదొడ్లు లేక ఇబ్బందులు పడుతూ, ఇండ్ల ముందు మురుగు కాలువల మధ్య జీవనం కొనసాగిస్తున్నామని బాధితులు వాపోతున్నారు. ఈ నేపథ్యంలో బాధితులు ఎంఆర్వోను కలిసి వినతిపత్రం సమర్పించారు. సమస్యను వెంటనే పరిష్కరిస్తామని ఎంఆర్వో హామీ ఇచ్చినట్లు తెలిపారు. మరోవైపు కాంట్రాక్టర్ సీసీ రోడ్డు పనులు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పినప్పటికీ, తమకు ముందుగా ఇళ్ల స్థలాలు కేటాయించిన తర్వాతే పనులు చేపట్టాలని బాధితులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జేకే ట్రస్ట్ చైర్మన్, మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ మండల ఏఎంసీ చైర్మన్ వి. నరసింహా చారి పాల్గొన్నారు.

# పేదల గుడిసెలు కూల్చడమే ఇందిరమ్మ రాజ్యమా?

– భూదాన్ భూముల్లో ప్రభుత్వ చర్యను ఖండించిన ఎంపీ రవిచంద్ర

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**



ఖమ్మం నగర శివారులోని భూదాన్ భూముల్లో పదేళ్లుగా నివాసం ఉంటున్న పేదల గుడిసెలను కాంగ్రెస్ ప్రభుత్వం దుర్మార్గంగా కూల్చి వేయడాన్ని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తీవ్రంగా ఖండిచారు. అక్కడ నివాసముంటున్న సుమారు 600 పేద కుటుంబాలపై వందలాది మంది పోలీసులు, పదుల సంఖ్యలో జేసీబీలు, ట్రాక్టర్లతో తెల్లవారు జామున్నే దాడి చేయడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పదే పదే ఇందిరమ్మ రాజ్యం అని ప్రగల్బాలు పలికే కాంగ్రెస్ నేతలు.. పేదల ఇల్లు కూల్చడమే ఇందిరమ్మ రాజ్యమా సమాధానం చెప్పాలని ఆయన నిలదీశారు. పేదల గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని వేడుకుంటూ, న్యాయపరంగా పోరాడుతున్న పేదలపై ప్రభుత్వం దుర్మార్గంగా విరుచుకుపడటం ద్వారా కాంగ్రెస్ అసలు స్వరూపాన్ని బయటపెట్టిందని మండిపడ్డారు. గుడిసెల తొలగింపును బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని, బాధితులకు అండగా ఉంటామని ఎంపీ రవిచంద్ర హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పేద ప్రజలపై నిజంగా సానుభూతి ఉంటే తక్షణమే అక్కడి అర్హులైన పేద కుటుంబాలకు పట్టాలు మంజూరు చేయాలని వద్దిరాజు రవిచంద్ర డిమాండ్ చేశారు.

# కొత్తగూడెం మేయర్ మూడ్ గణేష్ ను ఘనంగా సన్మానించిన సుజాతనగర్ పత్రిక విలేకరులు

**అక్షర కలం/ భద్రాద్రి కొత్తగూడెం:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ ని మంగళవారం సుజాతనగర్ మండల పత్రిక విలేకరులు వారి చాంబర్లో ప్రత్యేకంగా కలిశారు ఈ సందర్భంగా మేయర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం శాలువాలు కప్పి పూలదండలతో ఘనంగా సన్మానించి బొకేలు చేతికి అందజేశారు స్వీట్లు తినిపించి నోరు తీపి చేశారు ఉబ్బనపల్లి ప్రసాద్ మేయర్ గణేష్ కు కలం (పెన్ను) ను బహుమతిగా అందజేశారు విలేకరులు నూతన మేయర్ ను అడిగిన ప్రశ్నలకు ఈ విధంగా సమాధానం ఇచ్చారు 60 డివిజన్ల పై ప్రత్యేక దృష్టి సారించి అన్ని రంగాలలో అభివృద్ధి సాధించేలా సహకారం అందిస్తానని ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ అన్ని ప్రాంతాలు అన్ని విధాలుగా సమానంగా పరిపాలన విధానంలో ఎటువంటి అవకాశాలకు తావు లేకుండా ప్రభుత్వం నుండి రావలసిన పథకాలు ప్రతి ఒక్క ప్రాంతానికి న్యాయం జరిగేలా చేస్తామని వారు అన్నారు ప్రజలు అలాగే నాపై నమ్మకం ఉంచిన సభ్యులు వారి నమ్మకాన్ని వమ్ము కాకుండా పరిపాలన విధానాన్ని కొనసాగిస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో ఉబ్బనపల్లి ప్రసాద్ చల్లగుండ్ల నరేష్ కుమార్ అపర్ణ నాయుడు (అప్పు) బత్తుల రవికాంత్ కత్తి బాలకృష్ణ ఎస్.కె అజ్మత్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు మున్సిపాలిటీకి చెత్తబుట్టల కొరకు ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతుల మీదుగా మూడో వార్డు కౌన్సిలర్ అజ్మీరా వంశీకి పదివేల రూపాయల ఆర్థిక సాయం అందించిన నల్ల శ్రీను.

**అక్షర కలం / ఇల్లెందు**

ఇల్లందు మున్సిపాలిటీ కి చెత్తబుట్టల కోసం ఇల్లందు పట్టణంలోని మూడవ వార్డు కౌన్సిలర్ అజ్మీర వంశీకి మంగళవారం ఇల్లెందు శాసనసభ్యులు కనకయ్య చేతుల మీదుగా నల్ల శ్రీను పదివేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం




కనకయ్య మాట్లాడుతూ ఇల్లందు మున్సిపాలిటీకి పట్టణ పుర ప్రముఖులు ఆర్థికంగా స్థితి మంతులైన వ్యాపారస్తులు, కాంట్రాక్టర్లు చేతనైన ఆర్థిక సాయం అందిస్తూ ఇల్లందు పట్టణ అభివృద్ధి కోసం మునిసిపాలిటీకి చేయూత నివ్వాలని నల్ల శీను ను ఆదర్శంగా తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టౌన్ పట్టణ నాయకులు శ్రీధర్ గౌడ్, సీనియర్ పట్టణ నాయకులు బొల్ల సూర్యం తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సమగ్రాభివృద్ధికే 'క్యూర్ - ప్యూర్ - రేర్'

## "గ్రోత్ ఎక్స్ 2026" సదస్సులో మంత్రి శ్రీధర్ బాబు:

**హైదరాబాద్ : ఫిబ్రవరి 24, ( అక్షర కలం న్యూస్ ):**






తెలంగాణను అంతర్జాతీయ పెట్టుబడులకు గమ్యస్థానంగా మార్చాలనే లక్ష్యంతో.. త్వరలోనే 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ 2.0'కు శ్రీకారం చుట్టబోతున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధిని మరింత పరుగులు పెట్టించేలా, పెట్టుబడిదారులకు పూర్తిస్థాయిలో భరోసా కల్పించేలా, ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్గా నిలిచేలా అందరితో చర్చించి ఈ కొత్త విధానాన్ని రూపొందిస్తామన్నారు. మంగళవారం జూబ్లీహిల్స్ లోని జేఆర్సీ కన్వెన్షన్ సెంటర్ లో ది ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ(ఫ్యాప్సీ) ఆధ్వర్యంలో నిర్వహించిన "గ్రోత్ ఎక్స్ 2026 సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... గ్రోత్ అంటే యాదృచ్ఛికంగా వచ్చేది కాదని, భావి తరాల భవిష్యత్తు కోసం శాస్త్రీయంగా, ప్రణాళికాబద్ధంగా రూపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆ దిశగానే రాష్ట్ర ప్రభుత్వం "తెలంగాణ విజన్ 2047" ను రూపొందించిందన్నారు. ప్రస్తుతం 200 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఉన్న తెలంగాణను, 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్లకు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చాలన్నదే తమ లక్ష్యమని పునరుద్ఘాటించారు. ఈ లక్ష్య సాధనకు, రాష్ట్ర సమగ్రాభివృద్ధికి "క్యూర్ – ప్యూర్ – రేర్" అనే త్రిముఖ వ్యూహానికి శ్రీకారం చుట్టి అమలు చేస్తున్నామన్నారు. నగరం నుంచి గ్రామం వరకు ప్రతి ప్రాంతాన్ని వృద్ధి పథంలోకి తీసుకెళ్లడమే తమ అజెండా అని స్పష్టం చేశారు. ఏఐ, ఇండస్ట్రీ 5.0 లాంటి టెక్నాలజీస్ తో వర్క్ కల్చర్ లో మార్పు వచ్చిందని, రాబోయే రోజుల్లో కంపెనీల కంటే "ఎకో సిస్టం"కే ప్రాధాన్యత ఉంటుందన్నారు. అందుకే... భవిష్యత్తు కోసం ఎదురు చూడకుండా దానినే నిర్మించాలనే దృఢ సంకల్పంతో ముందుకు సాగుతున్నామన్నారు. పరిశ్రమలకు కేవలం అనుమతులు ఇచ్చే వ్యవస్థలా కాకుండా, వారితో కలిసి నడిచే భాగస్వామిగా ఉంటుందని, రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ముందుకు రావాలని పారిశ్రామికవేత్తలను ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు, ప్రముఖ వైద్యులు డా.నాగేశ్వర్ రెడ్డి, ఫ్యాప్సీ ప్రెసిడెంట్ ఆర్.రవి కుమార్, స్కై రూట్ ఏరో స్పేస్ ప్రతినిధి పవన్, గ్రోత్ ఎక్స్ 2026 కన్వీనర్ పంకజ్ దివాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డల కళ్యాణంతో తల్లిదండ్రుల కళ్ళల్లో ఆనందం వెల్లు విరియాలి..

## ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం...

## ప్రజలు గత పాలకులను విస్మరించారు...

## అభివృద్ధిలో దేశం మెచ్చే స్థాయిలో తెలంగాణ...

## పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 24 (అక్షర కలం)**

సుల్తానాబాద్ మండల కేంద్రంలోని యశోద నరహరి ఫంక్షన్ హాల్ లో మంగళవారం రోజున సుల్తానాబాద్ మున్సిపల్ తో పాటు మండలంలోని పలు గ్రామాలకు చెందిన 99 మంది లబ్ధిదారులకు ?99,11, 484 /- (తొంబై తొమ్మిది లక్షల పదకొండు వేల నాలుగువందల ఎనబై నాలుగు రూపాయలు) విలువ గల కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణి చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుండి ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ ముందుకు పోతుందని గత పాలకులు తొమ్మిది సంవత్సరాల కాలంలో ఏ ఒక్కరికి రేషన్ కార్డు అందించిన పాపాన పోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రి శ్రీధర్ బాబు సారధ్యంలో 333 రేషన్ కార్డులను అందించామని 824 కుటుంబాలకు లబ్ధి చేకూరిందని



నూతనంగా నమోదైన వారు 34 52 కుటుంబాలు కాగా 47 64 నమోదయాయని తెలిపారు. మండలంలో కొత్తగా రేషన్ కార్డులు 22 152 అందించామన్నారు. పూర్తిగా కుటుంబ సభ్యుల సంఖ్య 63 836 ఉన్నారని తెలిపారు. మండలంలో ప్రతినెల 357 856 క్వింటాల బియ్యాన్ని పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో హామీ ఇచ్చిన ప్రతి ఒక్క పథకాన్ని అమలు చేస్తామని అర్హులైన వారందరికీ పింఛన్లు అందిస్తూ ప్రతి పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తామని తెలిపారు. బి.ఆర్.ఎస్ ప్రభుత్వం 9 సంవత్సరాలు అధికారంలో ఉండి సుల్తానాబాద్ మండలాన్ని బ్రష్టు పట్టించిందని ఇక్కడ ఉన్న ప్రతి కార్యాలయాన్ని తరలించి ఈ ప్రాంతాన్ని ఎడారిగా మార్చిన చరిత్ర గత పాలకులదని అన్నారు. . అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నిర్విరామంగా కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తుందని దానికి నిదర్శనమే గ్రామాలలో జరిగిన ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించి 70% సర్పంచ్ అభ్యర్థులు ఘనవిజయం అందించారని హైదరాబాదు లో జూబ్లీహిల్స్ ఎన్నికలలో కాంగ్రెస్ 26 వేల ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించింది అన్నారు. పెద్దపల్లి, సుల్తానాబాద్ మున్సిపల్ లో 80% కాంగ్రెస్ అభ్యర్థులే విజయకేతనం ఎగురవేశారన్నారు. సంక్షేమ పథకాలలో ముందున్నామని మహిళలకు ఫ్రీ బస్సు, రైతులకు సన్న వడ్లకు బోనసు, రైతు బీమా, రైతు భరోసా అందిస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు తోపాటు ఇలా అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి ముందుకు పోతున్నామని రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి పథంలో పయనించేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. సుల్తానాబాద్ మున్సిపల్ లో 21 కోట్లతో సిసి రోడ్ల నిర్మాణం త్వరలోనే చేపడతామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం సస్యశ్యామలం అయ్యే విధంగా పాలన కొనసాగుతుందని రైతులకు పెద్దపీట వేస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలందరూ కాంగ్రెస్ పాలనలో సుభిక్షంగా ఉన్నారని పేర్కొన్నారు. గత పాలకులను విస్మరించి కాంగ్రెస్ ను ఆదరిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ, వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత, తాసిల్దార్ బషీరుద్దీన్, మున్సిపల్ కౌన్సిలర్లు, మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో పాటు లబ్ధిదారులు పలువురు పాల్గొన్నారు.

# జీవితంలో స్వీయ క్రమశిక్షణ కలిగి ఉంటే సులభంగా లక్ష్యాలను సాధించవచ్చు

## ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలి : ఎస్పీ రోహిత్ రాజు

**అక్షర కలం/ భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:**




కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన ాతీతీఅజవ–ాశ్రీఅజవ అవగాహనా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్పీరాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి,ప్రజలలో ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమమే ాతీతీఅజవ–ాశ్రీఅజవ–2026 అని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. రోడ్డు ప్రమాదాలను నియంత్రించడానికి ప్రజలకు అవగాహన కల్పించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ాతీతీఅజవ–ాశ్రీఅజవ ఝఎజుఖఅస్త్రఅ–2026 రెండవ విడుతలో భాగంగా మంగళవారం నాడు కొత్తగూడెం క్లబ్ నందు విద్యార్థిని,విద్యార్థులకు అవగాహన కల్పించారు.కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ ఆధ్వర్యంలో సబ్ డివిజన్ పోలీసులు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.సుమారుగా 3000 మంది విద్యార్థిని,విద్యార్థులు వివిధ కళాశాలలు,పాఠశాలల నుండి హాజరయ్యారు.ముందుగా మిమిక్రీ కళాకారుడైన రమేష్ విద్యార్థులను తనదైన శైలిలో ఉత్సాహపరిచారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ హెల్మెట్ వినియోగం,సీటు బెల్ట్ ప్రాధాన్యత,డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాల గురించి వివరించారు.రోడ్డు భద్రతా నియమాలను పాటించడంలో స్వీయ క్రమశిక్షణ కలిగి ఉంటే చాలావరకు రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని అన్నారు.రోడ్డుపై విధులలో ట్రాఫిక్ పోలీసులు ఉన్నా,లేకపోయినా వాహనాలను నడిపేటప్పుడు నియమ,నిబంధనలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించే విధంగా సివిక్ సెన్స్ ను కలిగి ఉండాలని కోరారు.జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలను గౌరవించి తమ ప్రాణ భద్రతతో పాటు,ఇతరుల భద్రతకు కూడా సహకరించాలని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.డ్రంక్ అండ్ డ్రైవ్,ర్యాష్ డ్రైవింగ్,సెల్ఫోన్ డ్రైవింగ్,రాంగ్ రూట్,సిగ్నల్ జంపింగ్,ఓవర్ లోడ్ వలన కలిగే ప్రమాదాల గురించి వివరించారు.విద్యార్థి దశలో ప్రతి ఒక్కరూ తమ తల్లిదండ్రుల ఆశయాలకు తగ్గట్టుగా నడుచుకుంటూ మంచిగా చదువుకుని క్రమశిక్షణతో ఉన్నతస్థాయికి ఎదగాలని అకాక్షించారు.అనంతరం సైబర్ నేరాలపై ఎస్పీ అవగాహన కల్పించారు.అత్యాశకు పోయి త్వరితగతిన డబ్బును సంపాదించాలనే ఆలోచనతో చాలామంది సైబర్ నేరాల బారిన పడి కష్టపడి సంపాదించిన నగదును కోల్పోతున్నారని తెలిపారు.చదువుకున్నవారే ఎక్కువమంది సైబర్ నేరాలు మారిన పడుతున్నారని తెలిపారు.ఓటీపి,హనీ ట్రాప్,ఆన్లైన్ ట్రేడింగ్,సోషల్ మీడియాల ద్వారా ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాల గురించి వివరించారు.

### గంజాయి సేవిస్తూ పట్టుబడితే జైలుకే

ప్రభుత్వ నిషేధిత గంజాయిని ఎవరైనా సరఫరా చేస్తున్నట్లుగానీ,సేవిస్తున్నట్లు గానీ తెలిస్తే వెంటనే పోలీసువారికి సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు. చాలామంది యువత గంజాయి మత్తుకు బానిసలై తమ అమూల్యమైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. ఎవరైనా గంజాయి సేవిస్తూ పోలీసులు పట్టుబడితే కేసు నమోదు చేయడమే కాకుండా జైలుకు పంపడం జరుగుతుందని తెలిపారు.అనంతరం రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తామని కార్యక్రమంలో పాల్గొన్నారు ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, వన్టౌన్ సిఐ కరుణాకర్,3 టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి,ఎస్సైలు రమణారెడ్డి,ప్రవీణ్,రమాదేవి ,విజయ,రాకేష్,విజయసింహారెడ్డి,ఉమ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



అక్షరకలం
APTELRNI No. 2009/27246

# మైనర్ డ్రైవింగ్‌పై ఉక్కుపాదం

**తల్లిదండ్రులకు గట్టిగా హెచ్చరికలు**

**జరిమానాలతో కఠిన చర్యలు**





**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 24. అక్షర కలం :**

రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా మైనర్ డ్రైవింగ్‌పై ట్రాఫిక్ పోలీసులు కఠిన చర్యలు ప్రారంభించారు. జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్ ఆదేశాల మేరకు మహబూబ్‌నగర్ పట్టణ పరిధిలో ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో మైనర్లు వాహనాలు నడుపుతున్న ఘటనలు వెలుగుచూశాయి. ఒక మైనర్ ఆటో రిక్షా నడుపుతుండగా, మరో ఆరు మంది మైనర్లు ద్విచక్ర వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారు. ఈ సందర్భంగా సంబంధిత మైనర్ల తల్లిదండ్రులను ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు పిలిపించి, మైనర్ డ్రైవింగ్ వల్ల కలిగే ప్రమాదాలు, చట్టపరమైన పరిణామాలు, భవిష్యత్‌లో ఎదురయ్యే తీవ్రమైన అనర్థాలపై ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వివరించారు. చట్టాన్ని ఉల్లంఘించినందుకు ఒక్కొక్కరికి రూ.1500 చొప్పున జరిమానా విధించారు. తల్లిదండ్రులు తమ పిల్లలు వాహనాలు నడపకుండా పర్యవేక్షించాలని, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని పోలీసులు హెచ్చరించారు. మైనర్ డ్రైవింగ్‌పై ఇలాంటి ప్రత్యేక తనిఖీలు ఇకముందు కూడా నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు.

# పాల దిగుబడినీ పెంచేందుకు పశు వైద్య శిబిరాలు

**మండల పశు వైద్యాధికారి డాక్టర్ నరేష్**



**కోయిల్ కొండ ఫిబ్రవరి 24 . అక్షరకాలం**

కోయిల్ కొండ మండలం తిరుమలంపల్లి గ్రామంలో మంగళవారం నిర్వహించిన ఉచిత పశు వైద్య శిబిరం విజయవంతం అయిందని మండల పశు వైద్యాధికారి డాక్టర్ నరేష్ తెలిపారు. ఈ శిబిరాన్ని గ్రామ ఉపసర్పంచ్ సాయిలు, మండల పశువైద్యాధికారి డాక్టర్ నరేష్ లు ప్రారంభించారు. కృత్రిమ గర్భధారణ చేసిన పశువులకు చూడి పరీక్షలు నిర్వహించారు. ఆవులకు, గేదెలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. దూడలకు నట ల నివారణ మందులను తాపడం జరిగింది అని వైద్యులు తెలిపారు. అనంతరం మండల పశు వైద్యాధికారి డాక్టర్ నరేష్ మాట్లాడుతూ ప్రస్తుత సీజన్లో పశువులకు ప్రభలే వ్యాధుల గురించి రైతులకు వివరించారు. రైతులు తమ పశువుల పట్ల జాగ్రత్తలు తీసుకొని పోషించాలని అన్నారు. ఎదకు వచ్చిన ఆవులకు, గేదెలకు సకాలంలో ఎదసూదులు వేసుకోవాలని సూచించారు. మండలంలోని గ్రామీణ ప్రాంతాలలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అభంగం పట్టణం పశు వైద్య శాఖ లైవ్ స్టాక్ అధికారి జయప్రద, కొత్లాబాద్ పశువైద్యాధికారి హర్షవర్ధన్, గోపాలమిత్ర సూపర్వైజర్ విజయ్ కుమార్, గోపాల మిత్రులు అశోక్ గౌడ్, బి వెంకట్ నారాయణ, రామకృష్ణ, వెంకోజీ, రామకృష్ణ, రాములు, రైతులు పాల్గొన్నారు.

# మత్స్య సహకార సంఘం అధ్యక్షుడికి ఘన సన్మానం

**మహబూబ్ నగర్. ఫిబ్రవరి 24. అక్షర కలం :**

మహబూబ్ నగర్ పట్టణంలోని తెలంగాణ చౌరస్తాలో ఉన్న మత్స్య సహకార సంఘం కార్యాలయంలో జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు గోనెల శ్రీనివాసులు ని ఘనంగా సన్మానించారు. గంగాపూర్ గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో జడ్చర్ల నియోజకవర్గానికి చెందిన మత్స్య సహకార సంఘం సభ్యులు కార్యక్రమాన్ని నిర్వహించారు. శేఖర్ ముదిరాజ్ నేతృత్వంలోని సభ్యుల బృందం అధ్యక్షుడికి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. మత్స్యకారుల సంక్షేమం కోసం జిల్లా స్థాయిలో చేపడుతున్న చర్యలు అభినందనీయమని పేర్కొన్నారు. సంఘ బలోపేతానికి మరింత కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా గోనెల శ్రీనివాసులు మాట్లాడుతూ మత్స్యకారుల ఆర్థికాభివృద్ధి, ప్రభుత్వ పథకాల సమర్థ అమలు తన ప్రాధాన్యమని తెలిపారు. గ్రామ స్థాయి సంఘాలు చురుకుగా పనిచేస్తే మత్స్యకారుల సమస్యలకు వేగంగా పరిష్కారం లభిస్తుందని అన్నారు. కార్యక్రమంలో స్థానిక మత్స్యకారులు, సంఘ సభ్యులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర 4వ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్లో జిల్లా పోలీసుల సత్తా

**13 పతకాల వర్షం..**

**జిల్లాకు కిరీటం**

**జాతీయ స్థాయిలో మరింత రాణించాలి -- ఎస్పీ డి.జానకి**

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 24. అక్షర కలం :**



పోలీసుల క్రమశిక్షణకు క్రీడాస్ఫూర్తి జతకలిసితే విజయాలు సొంతమవుతాయని జిల్లా పోలీసు సిబ్బంది మరోసారి రుజువు చేశారు. సైబరాబాద్ కమిషనరేట్ వేదికగా జరిగిన తెలంగాణ రాష్ట్ర 4వ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌లో జిల్లా క్రీడాకారులు అద్భుత ప్రదర్శనతో మొత్తం 13 పతకాలు కైవసం చేసుకున్నారు. వీటిలో 2 స్వర్ణ, 3 రజత, 8 కాంస్య పతకాలు ఉన్నాయి. విజేతలను ఎస్పీ కార్యాలయంలో సన్మానించిన జిల్లా ఎస్పీ డి.జానకి మాట్లాడుతూ, క్రీడలు శారీరక దృఢత్వమే కాకుండా మానసిక స్థైర్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. గెలుపు-ఓటములు సహజమని, విజయాన్ని సాధించిన వారు జాతీయ స్థాయిలో మరింత ప్రతిభ చాటాలని, పరాజయం పొందిన వారు నిరుత్సాహపడకుండా లోపాలను సరిదిద్దుకుని ముందుకు సాగాలని సూచించారు. జిల్లాకు కీర్తి తీసుకువచ్చిన క్రీడాకారులందరికీ అభినందనలు తెలిపారు.



**మెరిసిన విజేతలు**

ఆర్మ్ రెజ్లింగ్, వెయిట్‌లిఫ్టింగ్‌లో స్వర్ణం -- మహిళా పీసీ 2405 రాధిక (అడ్డకల్ పీఎస్)బ్యాడ్మింటన్ 55ం సింగిల్స్, డబుల్స్‌లో ప్రతిభ -- హెడ్ కానిస్టేబుల్ 1532 శేఖర్ (టూ టౌన్ పీఎస్)బ్యాడ్మింటన్ 55ం డబుల్స్ -- హెచ్‌సీ 2128 పురేందర్ (ఏఆర్)బాడీ బిల్డింగ్ 90ంలో రజతం, లాన్ టెన్నిస్‌లో కాంస్యం -- హెచ్‌సీ 373 ఇమ్రాన్ (ఏఆర్)స్విమ్మింగ్ 200 మీటర్ల ఫ్రీ స్టైల్‌లో రజతం, 200 మీటర్ల వ్యక్తిగత ఒ 100 మీటర్ల బటర్‌ఫ్లైలో కాంస్యం -- ఏఆర్‌పీసీ 2758 బిక్షం స్విమ్మింగ్ బ్రెస్ట్ స్ట్రోక్‌లో కాంస్యం -- ఏఆర్‌పీసీ 525 నర్సింహారెడ్డిబాక్సింగ్‌లో కాంస్యం -- ఏఆర్‌పీసీ 2908 రఘునాయక్‌జట్టు విభాగంలో కాంస్యం -- పీసీ 93 విష్ణువర్ధన్ రెడ్డి (భూత్పూర్)ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎన్.బి. రత్నం, ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డీసీఆర్‌బీ డీఎస్పీ రమణా రెడ్డి, ఆర్ఐలు, ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు. పోలీసు సిబ్బంది విధులతో పాటు క్రీడల్లోనూ చురుకుగా పాల్గొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, జట్టు భావనను పెంపొందించుకోవాలని ఎస్పీ ఆకాంక్షించారు. జిల్లా పేరు మరింత ఉన్నతస్థాయికి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

# నాగర్‌కర్నూల్‌లో జాతరలో దారుణం: పసికందు మృతి

**బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించడంతో పాటు ఇల్లు, ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి:**

**తెలంగాణ జనసమితి పార్టీ.**



**హైదరాబాద్ : ఫిబ్రవరి 24' ( అక్షర కలం న్యూస్ ):**

నాగర్‌కర్నూల్ జిల్లాలోని కుమ్మెర గ్రామంలో ఫిబ్రవరి 18, 2026న నిర్వహించిన జాతర సందర్భంగా గుట్టపై ఉన్న మల్లన్న స్వామి దర్శనానికి వచ్చిన దంపతులపై జరిగిన దాడి విషాదాంతమైంది. ఈ ఘటనలో రెండు నెలల పసికందు మృతి చెందడం తీవ్ర ఆవేదనకు గురిచేసింది. బాధితులు చిలుకేశ్వరం మౌనిక, గణేష్‌లు జాతర సందర్భంగా మల్లన్న స్వామి దర్శనానికి వెళ్తుండగా కొందరు వ్యక్తులు కులం పేరుతో దూషిస్తూ వారిపై అసభ్యంగా ప్రవర్తించినట్లు ఆరోపణలు ఉన్నాయి. అక్కడితో ఆగకుండా వారిపై దాడికి పాల్పడి, బాధితుల చేతిలో ఉన్న రెండు నెలల పసికందును కాలితో తన్నినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. దాడిలో తీవ్రంగా గాయపడిన ఆ శిశువును సమీప ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మరుసటి రోజు మృతి చెందినట్లు సమాచారం. ఈ ఘటనతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. బాధిత కుటుంబం న్యాయం చేయాలని డిమాండ్ చేస్తోంది. ఇప్పటి వరకు ఈ ఘటనకు సంబంధించిన నిందితులను పోలీసులు అరెస్టు చేయలేదని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. వెంటనే నిందితులను అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

**" ఘటనను ఖండించిన టీజేఎస్"**

తెలంగాణ జన సమితి రాష్ట్ర బీసీ కన్వీనర్ జస్వంత్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె వినయ్, రాష్ట్ర కమిటీ సభ్యులు, ఎల్బీనగర్ ఇంచార్జ్ కేవీ రంగారెడ్డిలు మాట్లాడుతూ.. ఈ దారుణ ఘటనపై ప్రభుత్వం, పోలీసు శాఖ తక్షణ చర్యలు తీసుకోవాలని, నిందితులను తక్షణమే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబానికి ప్రభుత్వం నుండి తగిన ఆర్థిక సాయం అందించడంతో పాటు ఇల్లు, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఆలకుంట్ల వెంకటేష్, శంకర్, కల్వకుర్తి జేఏసి నాయకులు జంగయ్య పాల్గొన్నారు.

# సిఎం కప్ అండర్ 15 జిమ్నాస్టిక్ చాంపియన్ షిప్ లో ఆల్ రౌండ్ ప్రతిభ కనబరచిన చిన్నారి చల్లా వైష్ణవి రెడ్డి.

**హైదరాబాద్: ఫిబ్రవరి 24,( అక్షర కలం న్యూస్ ):**




కొంపల్లిలోని సాధువాసిని పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న 11ఏళ్ళ విద్యార్థిని ప్రస్తుతం జరుగుతున్న. సీఎం కప్ జిమ్నాస్టిక్ క్రీడా విభాగంలో పోటీ పడుతూ మొత్తం నాలుగు పతకాలను సాధించింది. బ్యాలెన్స్ భీమ్ లో రజత పతకం, ఫ్లోర్ ఎక్సర్ సైజ్ లో రజత పతకం, అనీవెన్ బార్స్ లో కాంస్య పతకం సాధించింది. వి.జే. జిమ్నాస్టిక్ అకాడమిలో కోచ్ కె. విజయ్ పాల్ రెడ్డి మార్గ దర్శక శిక్షణలో కేవలం రెండున్నర సంవత్సరంలో క్రమబద్ధమైన శిక్షణలో ఈ అద్భుతమైన విజయం సాదించడం విశేశం. ఇదే అకాడమికి చెందిన ఎస్. ఇష్టారెడ్డిబ్యాలెన్స్ భీమ్ విభాగంలో కెవలం0.04 పాయింట్ల తేడాతో నాలుగో స్థానంలో నిలిచి తన ప్రతిభను చాటుకుంది. అండర్ 11 ఏళ్ళ చిన్నారి చల్లా వైష్ణవి రెడ్డి అండర్ 15 విభాగంలో విజయాలు అందుకొని మరిన్ని విజయాలు అందుకోవాలని ఆశిద్ధాం.



# ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి... సీఎస్ రామకృష్ణ రావు

**ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు**

**ఇంటర్ థియరీ పరీక్షల నిర్వహణ**

**ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండాలి**

**పరీక్షా సమయానుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలి**

**ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షల నిర్వహణ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎస్**

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**




ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షలను రాష్ట్రంలో పకడ్బందీగా నిర్వహించాలని సి.ఎస్. కే రామకృష్ణారావు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షల నిర్వహణపై సీఎస్, అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ కె. రామకృష్ణ రావు మాట్లాడుతూ, పరీక్షలు ఎటువంటి రిమార్కులు లేకుండా, సజావుగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. పరీక్షా కేంద్రాలకు ఎవరికీ సెల్ ఫోన్ తీసుకుని రావడానికి అనుమతి లేదని, సీసీ కెమెరాల సమక్షంలోనే ప్రశ్నాపత్రాలు సీల్ ఓపెన్ చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు వచ్చే ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా చెక్ చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు ప్రవేశ ద్వారం వద్ద ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా చెక్ చేసే వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని, పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు పరీక్ష హాల్స్ లో త్రాగు నీరు అందించాలని, అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం రవాణా కోసం పరీక్షకు సకాలంలో హాజరయ్యే విధంగా అనుకూలంగా ఆర్టీసీ బస్సులు పరీక్షా కేంద్రాల రూట్ లలో స్పెషల్ బస్సులు నడపాలని అన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు, కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణ స్థానిక సంస్థలు పర్యవేక్షించాలని ఆయన సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్, అధికారులతో మాట్లాడుతూ, పరీక్షా పత్రాలు, జవాబు పత్రాల రవాణా బందోబస్తు తో పటిష్టంగా చేపట్టాలన్నారు. సిబ్బందికి కావాల్సిన అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థుల రవాణాకు ఆర్టీసీ బస్సుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. చీఫ్ సూపరింటెండెంట్ మినహాయించి, ఏ ఒక్కరికి మొబైల్ ఫోన్ పరీక్షా కేంద్రాల లోకి అనుమతించవద్దని స్పష్టం చేశారు. విద్యార్థులకు సరిపడ బెంచీలు, ఫర్నీచర్ ఉండాలని, కనీస సౌకర్యాల కల్పన చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, జిల్లా విద్యాశాఖ అధికారిణి చైతన్య జైని, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. రామారావు, జిల్లా రవాణాశాఖ అధికారి జగదీష్, టిజి ఆర్టీసీ ఆర్ఎం వెంకన్న, మునిసిపల్ కమిషనర్లు మునవర్ అలీ, గురులింగం, సంపత్ కుమార్, రామ్ దుర్గారెడ్డి, నర్సింహ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955